

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 'జమిలి' బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ ముందుకు

16

## సింపుల్ గవర్నమెంట్.. స్పీడ్ గవర్నెన్స్!




- ప్రజా సమస్యలపై తక్షణం స్పందించాలి
- హంగూ, ఆర్భాటాలు అవసరం లేదు
- రాష్ట్ర పునర్నిర్మాణమే మన తక్షణ కర్తవ్యం
- పాలనలో మార్పు స్పష్టంగా గోచరించాలి
- అభివృద్ధికి నిధులకంటే.. సంకల్పం ముఖ్యం
- సంపద సృష్టితో సమానంగా.. సంక్షేమం
- మన పాలసీలే.. ప్రగతిరథ చక్రాలు
- టీంలీడర్‌గా మీకు అందుబాటులో ఉంటా
- ప్రతి ఆరు నెలలకోసారి సమీక్షించుకుందాం
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగింపులో సీఎం చంద్రబాబు

2

## తెలుగుతేజం గుకేష్.. చెస్ జగజ్జేత!



- అత్యంత పిన్న వయసులో వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్ విజేత
- డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌పై విజయం
- విశ్వనాథన్ ఆనంద్ తరువాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయుడు
- రాష్ట్రపతి, ప్రధాని, ప్రముఖుల అభినందనలు

18

## అమరావతి @ రూ.20.5వేల కోట్లు

- ప్రజా రాజధానే యువతకు ఉపాధి దేవాలయం
- విశాఖ, తిరుపతి, అమరావతి నగరాలపై ప్రత్యేక ఫోకస్
- నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం
- పలు నాలెడ్జి ఎకానమీ యూనివర్శిటీలు రాష్ట్రానికి వస్తున్నాయి
- టాప్ 10 వర్శిటీలు, టాప్ 10 ఆసుపత్రులు రానున్నాయి
- రాజధాని అమరావతిపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- నిర్మాణ పనులపై సీఆర్డీఏ కమిషనర్ ప్రజెంటేషన్

5

## తెలుగు కుర్రాడి విజయం అద్భుతం

సీఎం చంద్రబాబు ప్రశంసలు

8

## నిన్ను చూసి దేశం గర్విస్తోంది

గుకేష్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

7

## 'రెవెన్యూ'పై నమ్మకం పెంచండి

- భూ అక్రమాలను సరిదిద్దడం ప్రభుత్వ బాధ్యత
- వ్యవస్థ పునర్నిర్మాణాన్ని ఛాలెంజ్‌గా తీసుకుంటున్నా
- కలెక్టరు, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీలతో టాస్క్‌ఫోర్సు
- గత పాలకుల వైఫల్యానికి రూ.37 కోట్లు మూల్యం
- తప్పు చేస్తే శిక్ష తప్పదన్న భయం వచ్చేలా పనిచేయాలి
- రెవిన్యూ వ్యవస్థపై సీఎం చంద్రబాబు ఆదేశం

3

## విద్య, నైపుణ్యం, ఉద్యోగం

- భవిష్యత్తుకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక
- నైపుణ్యాభివృద్ధిని విద్యలో భాగం చేయాలి
- సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించాలి
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు
- జీరో డ్రాపవుట్స్.. నాణ్యమైన విద్య లక్ష్యమన్న లోకేష్
- పాఠశాల విద్యాశాఖపై సచివాలయంలో సమీక్ష

6

## ఎనర్జీ హబ్‌గా ఏపీ

- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌పైనే ఫోకస్
- కొత్త విద్యుత్ పాలసీతో మెరుగైన ఫలితాలు
- ఆనాటి సంస్కరణల ఫలితమే ఈనాటి ప్రగతి
- విద్యుత్, ఇంధన ప్రగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్లకు ఆదేశం

3

## స్మార్ట్ పోలీస్! ఫ్రెండ్లీ పోలీసింగ్!!

- రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణే కీలకం
- మత్తుపై ఉక్కుపాదం మోపండి
- నేర నియంత్రణలో సాంకేతికత సాయం
- యాక్సిడెంట్ ప్రోన్ ప్రాంతాలపై దృష్టి పెట్టండి
- రాష్ట్ర పోలీస్‌కు సీఎం చంద్రబాబు ఆదేశం

5

## పింఛను అనర్హులపై వేటు

- హైబ్రిడ్ విధానంతో కట్టుదిట్టమైన పరిశీలన
- ఫిజికల్ వెరిఫికేషన్ కలెక్టర్ల బాధ్యత
- సదరం సర్టిఫికెట్లపైనా దృష్టిపెట్టండి
- ఉపాధి నిధులను సద్వినియోగపర్చాలి
- అంతర్గత రహదార్ల అభివృద్ధి భేష్
- పారిశ్రామికవేత్తలుగా డ్వాక్రా మహిళలు
- కలెక్టర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు
- గ్రామీణాభివృద్ధిపై దిశానిర్దేశం

6

## జిల్లాల టార్గెట్ జాబ్స్!

- ఉద్యోగ కల్పనే ప్రాతిపదిక కావాలి
- ఈసారి ఎన్ని ఉద్యోగాలు కల్పించామన్న వివరాలతో రావాలి
- నియోజకవర్గానికొక ఇండస్ట్రియల్ పార్కు లక్ష్యం
- ఏర్పాటులో రైతులను భాగస్వాములను చేయండి
- పరిశ్రమలకు అనుమతుల విషయంలో అలసత్వం తగదు
- ఆ పరిస్థితిని పోగొట్టి అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం..
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

4

## రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్

- ఇదే కూటమి ప్రభుత్వ విధానం
- పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం
- ఐదేళ్లుగా విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రగతి పథంలో సాగుతున్నాం
- ఆరు నెలల పాలనపై ఎక్స్‌లో మంత్రి లోకేష్

7



శ్రీకాకుళంలో నివసించే సిక్కు కుటుంబానికి లోకేష్ అండ 7

## గత ప్రభుత్వంలో మద్యం మాఫియాపై విచారణ

- ఎక్సైజ్ శాఖలో దుర్వినియోగం అరికట్టాలి
- డిజిటల్ పేమెంట్లపై ఐవీఆర్ఎస్ సర్వే చేద్దాం
- ఇసుక అందుబాటుపై 86 శాతం సంతృప్తిగా ఉన్నారు
- టన్ను ఇసుకా బయట రాష్ట్రాలకు తరలకూడదు
- రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణే పెద్ద సవాల్
- ఈగల్‌ను ఏర్పాటు చేశాం.. ప్రతి ఏడాది నిధులిస్తాం
- కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

2

## ఆరు నెలల పాలనలో అనేక అడుగులు వేశాం

- ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం
- సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్

7

- ప్రజా సమస్యలపై తక్షణం స్పందించాలి
- హంగూ, ఆర్భాటాలు అవసరం లేదు
- రాష్ట్ర పునర్నిర్మాణమే మన తక్షణ కర్తవ్యం
- పాలనలో మార్పు స్పష్టంగా గోచరించాలి
- అభివృద్ధికి నిధులకంటే.. సంకల్పం ముఖ్యం
- సంపద సృష్టితో సమానంగా.. సంక్షేమం
- మన పాలసీలే.. ప్రగతిరథ చక్రాలు
- టీంలీడర్‌గా మీకు అందుబాటులో ఉంటా
- ప్రతి ఆరు నెలలకోసారి సమీక్షించుకుందాం
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగింపులో సీఎం చంద్రబాబు

# సింపుల్ గవర్నమెంట్..
# స్పీడ్ గవర్నెన్స్!

అమరావతి, (చైతన్య రథం): ఏపీ పునర్నిర్మాణమే ప్రభుత్వ తక్షణ కర్తవ్యమని, అందులో జిల్లాల కలెక్టర్లు ముఖ్యభూమిక పోషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సచివాలయం వేదికగా రెండురోజులపాటు సాగిన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో గురువారం రాత్రి చంద్రబాబు ముగింపు ఉపన్యాసమిచ్చారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సు సుదీర్ఘంగా 13 గంటలపాటు సాగింది. రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా కీలక విభాగాలను లోతుగా సమీక్షించిన చంద్రబాబు.. కలెక్టర్లకు మార్గనిర్దేశనం చేశారు. 'సింపుల్ గవర్నమెంట్.. స్పీడ్ గవర్నెన్స్' ప్రభుత్వ ఉద్దేశంగా గుర్తుచేస్తూ.. పాలనలో స్పష్టమైన మార్పు కనిపించేలా కలెక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలని చంద్రబాబు సూచించారు. 'ఆరు నెలల్లో విధ్వంసం నుంచి వికాసంవైపు ప్రయాణం చేస్తున్నా'మని అంటూనే.. రాష్ట్ర పునర్నిర్మాణంలో యంత్రాంగం పాత్ర కీలకమని ఉద్ఘాటించారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్' పెరగాలని అంటూనే.. 'మొదటి నుంచీ హంగూ ఆర్భాటాలు లేవు. రెడ్, గ్రీన్ కార్పెట్లు లేవు. ఎంత సింపుల్‌గావుంటే ప్రజలు అంత అభిమానిస్తారు, అభినందిస్తారు. అధికారులుగా ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించండి' అని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారమే ముఖ్యమని, సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలన్నారు. ప్రజలు సమస్యలతో మీ దగ్గరకు వస్తున్నారంటే.. ఎక్కడో మన పరిపాలనలో లోపాలు ఉన్నట్టు గ్రహించాలి. ఆర్థికేతర సమస్యల్ని సాధ్యమైనంత వరకూ సంపూర్ణంగా పరిష్కరించండి. ఒకవేళ పరిష్కారం కాకపోతే.. ఎందుకు పరిష్కరించలేక పోయామో కారణాలను స్పష్టంగా రికార్డుల్లో పెట్టండి. నిజమైన అర్హులకు ఆర్థిక సమస్యలూ పరిష్కరించాలి. అన్ని కార్యక్రమాలకూ నిధులు అవసరం లేదు.. సంకల్పం ముఖ్యం' అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రభుత్వంలో ఇంకా గుక్క తిప్పుకోలేని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమించగలిగే ఆత్మస్థైర్యం కూడా ఉందన్నారు. సూపర్ సిక్స్‌లో కొన్ని ఇప్పటికే అమలు చేశామని అంటూ.. ఇంకా కొన్ని అమలు చేయాల్సి ఉందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో వినూత్నంగా ఆలోచన చెయ్యాలంటూనే.. ఇన్నోవేషన్ కనిపించాలని సూచించారు.

'అన్న క్యాంటీన్, పెన్షన్లు, దీపం, డీఎస్సీలు అమలు చేశాం. పనులు చేయడం ఒక ఎత్తు అయితే దానిని ప్రజల్లోకి



తీసుకుపోవడం మరో ఎత్తు. ప్రభుత్వం ఏం చేస్తుంది, ఏం చేయగలుగుతుందో ప్రజలకు చెపాల్సింది మీరే' అని చంద్రబాబు స్పష్టం చేశారు. 'మీ దగ్గరకు ఎవరు వచ్చినా కలిసేలా రిసెప్షన్ సెంటర్ పెట్టండి. మనం ప్రజా సేవకులమేగాని, పెత్తందారులం కాదు. ప్రతి నెలా మొదటి తారీఖున ప్రజల సేవ కార్యక్రమం పెట్టాం. మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పెట్టుకున్నాం. 25 పాలసీలు ఇప్పటికే ఇచ్చాం. అవసరమైతే మరో 5 పాలసీలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. వాట్సప్ గవర్నెన్స్ పటిష్టంగా అమలు చేద్దాం. సాంకేతికతను ఉపయోగించుకొని మెరుగైన ఆలోచనలు చేయాలి. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు మొదటి ప్రాధాన్యమివ్వాలి. తప్పు చేసిన వాళ్లు మళ్లీ తప్పు చేయాలంటే భయపడేలా చేసి రెవిన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలి' అని చంద్రబాబు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. లా అండ్ ఆర్డర్‌కు అధిక ప్రాధాన్యమివ్వాలంటూనే.. మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఎవ్వరినీ వదిలి పెట్టవద్దని గట్టిగా చెప్పారు. మద్యం, శాండ్ పాలసీలో చాలా స్పష్టత ఇచ్చామని, గంజాయిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య రంగంలో రియల్ టైం మానిటరింగ్ చేస్తున్నామని, రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఎట్టిపరిస్థితుల్లో చెక్ పెట్టాలి. స్మగ్లర్లు ఎంత పెద్దవాళ్లయినా వదలొద్దు. ప్రక్షాళన ముఖ్యం అని చంద్రబాబు సూచించారు.

అగ్రికల్చర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అంటూ.. రైతులకు ఏ ఒక్క సమస్యా రాకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్నింటినీ పూర్తి చేస్తామని, వంశధార, పోలవరానికి కనెక్టివిటీ ఇస్తే గేమ్‌ఛేంజర్ అవుతుందన్నారు. గోదావరి నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకువెళతామని, ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తెచ్చేలా చూడాలని కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. జీరో పావర్టీ, పీ4 పాలసీలన్నింటిలోనూ అమలు చేయాలంటూ.. నాణ్యమైన విద్యను అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామంటూ.. జల్ జీవన్ మిషన్, అర్బన్ ఏరియాలో అమృత్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి అందిస్తామన్నారు. నరేగా ద్వారా ఏ జిల్లాలో ఎంత లేబర్ కాంపోనెంట్ చేయగలిగితే అంత మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందని, ఒకప్పుడు రూ.2వేల నుంచి రూ.10వేల కోట్లకు తీసుకువెళ్లానని గుర్తు చేసుకున్నారు.

ప్రభుత్వ భవనాలన్నింటిపై సోలార్ రావాలని, రూఫ్ టాప్ సూర్యఘర్, కుసుమ్ ఘర్ ఉపయోగించుకోవాలన్నారు. ఇప్పుడుగాని ఉపయోగించుకోకపోతే తరువాత ఆంక్షలు పెడతారని, అప్పుడు చేయగలిగేదీ ఏమీ ఉండదని హెచ్చరించారు. పాలసీలన్నింటినీ ప్రజలతో అనుసంధానించి.. 10 సూత్రాలను అమలు చేయడంలో ప్రతి ఒక్క కలెక్టర్ ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉంటేనే వాళ్లు మనతో ఉంటారని, 1995లో సీఎంగా ప్రతి ఒక్క రోజూ క్రియేటివిటీ ఉండేదని, ప్రతి ఒక్క సమస్యనూ పరిష్కారంగా మార్చుకున్నామన్నారు. నేను తెచ్చిన కార్యక్రమాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలు అవుతున్నాయని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేస్తూ.. ఎమ్మెల్యేలు చేసిన తప్పుడు పనులు కలెక్టర్లు చేస్తే దాని ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. దీన్ని దృష్టిలో పెట్టు కొని పని చేయాలని సూచించారు. 'నేను మీకు టీం లీడర్‌ను. అందరికీ అందుబాటులో ఉంటాను. ప్రతి 6 నెలలకు అన్ని శాఖలతో రివ్యూ చేసుకొని రాష్ట్రాన్ని ముందుంచేలా చూస్తున్నాను. దానికి మీ అందరి సహకారం కావాలి' అని చంద్రబాబు పిలుపు నిచ్చారు.

## గత ప్రభుత్వంలో మద్యం మాఫియాపై విచారణ

- ఎక్సైజ్ శాఖలో దుర్వినియోగం అరికట్టాలి
- పలు పారామీటర్లతో నాణ్యతను చెక్ చేస్తున్నాం
- డిజిటల్ పేమెంట్లపై ఐవీఆర్‌ఎస్ సర్వే చేద్దాం
- ఇసుక అందుబాటుపై 86 శాతం సంతృప్తిగా ఉన్నారు
- టన్ను ఇసుకా బయట రాష్ట్రాలకు తరలకూడదు
- రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణే పెద్ద సవాల్
- డీ ఎడిక్షన్, రిహాబిలిటేషన్ సెంటర్లపై దృష్టిపెట్టాలి
- ఈగల్‌ను ఏర్పాటు చేశాం.. ప్రతి ఏడాది నిధులిస్తాం

కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వంలో మద్యం అమ్మకాలకు సంబంధించి హోల్ సేల్ లిక్కర్ తయారీ మొదలు కుని రిటైల్ విక్రయదారు వరకు అక్రమాలకు పాల్పడ్డారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అమ్మకాల్లో నగదు లావాదేవీలు చేశారు తప్ప ఎక్కడా డిజిటల్ లావాదేవీలు చేయలేదు.. ఈ అంశాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరు గుతోందని వెల్లడించారు. రెండోరోజు గురువారం సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఎక్సైజ్, గనుల శాఖలపై సమీక్షించారు. రాష్ట్రం నుంచి టన్ను ఇసుక కూడా బయటి రాష్ట్రాలకు వెళ్లడానికి వీలులేదని కలెక్టర్లకు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఇసుక విషయంలో కూడా అవకతవకలు జరిగాయి.. సమస్యలను సరిదిద్దామని వివరించారు. సీనరేజీ తీసేశాం కాబట్టి అక్రమ రవాణాను పూర్తిగా నియంత్రించాలని సూచించారు. రాత్రి వేళ ఆపి ఉదయం తనిఖీలు చేయా లని, నెలకు ఒకసారి సమావేశం పెట్టి ధర తగ్గించడానికి అన్ని మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధు లు ఎవరూ ఇసుక విషయంలో తలదూర్చకూడదని స్పష్టం చేశారు. ఇసుక సరఫరాకు సంబంధించి ఐవీఆర్‌ఎస్ ద్వారా ప్రజా స్పందనను తీసుకుంటున్నామని 86 శాతం సంతృప్తికరంగా ఉందని తెలిపారు.

### డిజిటల్ పేమెంట్లపై ఐవీఆర్‌ఎస్ సర్వే

పలు పారామీటర్లతో లిక్కర్, బీర్ నాణ్యతను చెక్ చేస్తున్నాం..ఎక్సైజ్ శాఖలో దుర్వినియోగం అరికట్టాలని ఆదేశించా రు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కంట్రోల్ చేయాలని సూచించారు. సరిహద్దుల దగ్గర ఇంకా జాగ్రత్తగా ఉండాలి. డిజిటల్ పేమెంట్లు చేస్తున్న వారి నెంబర్లు తీసుకుంటే ఐవీఆర్‌ఎస్ సర్వే చేద్దామని సూచించారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

### గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై దృష్టిపెట్టాలి

ఎన్నికల్లో స్పష్టమైన హామీ ఇచ్చాం. మిగిలిన నేరాలను నియంత్రించగలిగాం కాని గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైన వారిని మార్చడం చాలా కష్టం. గంజాయి సేవించిన వారు తల్లిదండ్రులపైనే దాడులకు పాల్పడుతున్నారు. లైంగిక వేధిం పులు అనేవి గంజాయి, డ్రగ్స్, సెల్‌ఫోన్ల కారణంగా జరుగుతున్నాయి. అన్ని జైళ్లలో 80 శాతం మంది గంజాయి, డ్రగ్స్ నిందితులే ఉన్నారు. గత ఐదేళ్లలో గంజాయిపై ఒక్క సమీక్ష కూడా చేయలేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే వీళ్లు మరింత రెచ్చిపోతారు. గంజాయికి చిరునామా ఇప్పుడు ఏపీ కాదు..మనం తగ్గామని తెలిపారు. డీ అడిక్షన్, రిహాబిలిటేషన్ సెం టర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మనకు ఇదొక పెద్ద సవాల్. ఈ మూడింటిపై మరింత ఫోకస్ పెట్టండి, దీనిపై వెనక్కి తగ్గేదిలేదు, జీరో టాలరెన్స్ మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ నిందితులు జైళ్లకు వెళ్లిన తర్వాత ఏం చేస్తున్నారనేది పర్యవేక్షించాలి. క్యాబినెట్ సబ్ కమిటీని కూడా నియమించాం. ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) ఏర్పాటు చేశాం. ప్రతి ఏడాది నిధులు విడుదల చేస్తాం.. వైద్య ఆరోగ్యశాఖ కూడా ఇందులో భాగస్వామ్యం కావాలి. దీనిపై కలెక్టర్లు, ఎస్పీలు కూడా సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. డి ఎడిక్షన్ కేంద్రాలకు తగిన నిధులు సమకూర్చడం జరుగుతుంది. మద్యం అమ్మకాలపై 2 శాతం సెస్ వసూలు చేస్తున్నామని తద్వారా సుమారు రూ.150 కోట్లు సమకూరనున్నాయని, ఆ నిధులను ఇందుకోసం కేటాయిస్తామని తెలిపారు. ఈ కేంద్రాల్లో కొంతమంది నిపుణులైన డాక్టర్లు, మానసిక వైద్యులను నియమించుకుని బాధితుల్లో పరివర్తన తీసుకువచ్చేలా కృషి చేయాలని చెప్పారు.

### నాటుసారా రహిత రాష్ట్రానికి కార్యాచరణ

అంతకుముందు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్‌కుమార్ మీనా ఇసుక, మద్యంపై సమీక్షలో మాట్లాడుతూ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీఎంకు వివరించారు. జనవరి మొద టివారంలో రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా ప్రకటించే విధంగా కార్యాచరణ చేపట్టామని చెప్పారు. కర్నాటక, గోవా, యానాం రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి ప్రవేశించకుండా సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పటిష్ట చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇసుక అక్రమ రవాణా నివారణకు కూడా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని 39 చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

చైతన్యరథం

# ఎనర్జీ హబ్‌గా ఏపీ



అమరావతి (చైతన్య రథం): ఏపీ స్టేట్‌ను ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దాలని, అవసరమైతే గ్రీన్ కారిడార్స్‌ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండోరోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో విద్యుత్ శాఖను సమీక్షిస్తూ.. సోలార్ విండ్ పంప్డ్ బ్యాటరీ ఎనర్జీ అనేది రాష్ట్రానికి చాలా ప్రధానమన్నారు. ఇప్పటికే థర్మల్, హైడల్, గ్యాస్ ఉన్నాయని, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌ను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్, ఇంధన ధరలు తగ్గాల్సిన అవసరముందని, అలా చేయాలంటే విద్యుత్ వాహనాలను ప్రోత్సహించాలని సూచించారు. కొత్త విద్యుత్ పాలసీ ప్రకారం రాష్ట్రంలో ఛార్జింగ్ స్టేషన్లు నెలకొల్పనున్నామని, దీంతో కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు. 'మనకు పోర్టులు పెద్ద అడ్వాంటేజ్. సూర్య ఘర్ కింద ప్రతి ఇంటి మీద విద్యుదుత్పత్తి చేసే పరిస్థితి రావాలి. ఈ పథకంలో సబ్సిడీని వివరించండి. విద్యుత్‌ను వాడుకోగా మిగిలిన విద్యుత్‌ను విక్రయించుకునే సౌలభ్యాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే కుప్పంలో ఒక మోడల్ యూనిట్ నెలకొల్పే ఆలోచన చేస్తున్నామని, ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లోవున్న ఖాళీ ప్రదేశాల్లో ఈ విధానం అమలుకు ప్రణాళిక సిద్ధం చేద్దామన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనగా వివరిస్తూ.. ఈ విధానంలో రైతులనూ ప్రోత్సహించాలన్నారు. 'విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి 2004లో నా పవర్ పోగొట్టుకున్నాను'

- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌పైనే ఫోకస్
- కొత్త విద్యుత్ పాలసీతో మెరుగైన ఫలితాలు
- ఆనాటి సంస్కరణల ఫలితమే ఈనాటి ప్రగతి
- విద్యుత్, ఇంధన ప్రగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్లకు ఆదేశం

అని చంద్రబాబు చమత్కరిస్తూ.. ఆనాటి సంస్కరణల ఫలితమే ఈరోజు మన ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసే పరిస్థితికి రావడమని వివరించారు. విద్యుత్‌ను అందరూ సీరియస్‌గా తీసుకోవాలని నొక్కి చెబుతూ.. ఒక యూనిట్‌ను సేవ్ చేస్తే రెండు యూనిట్లను ఉత్పత్తి చేయవచ్చని అన్నారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని, ఈ రంగంలో అత్యుత్తమ సేఫ్టీ సాధించాలని కలెక్టర్లకు పిలుపునిచ్చారు. ఇకపై విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు.

విద్యుత్ శాఖ ప్రగతిపై రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె విజయానంద్ ప్రజెంటేషన్ ఇస్తూ.. పీఎం సూర్య ఘర్ యోజన పథకానికి నేషనల్ పోర్టల్ ద్వారా ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్ కింద 6.39 లక్షలమంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. వీరిలో 77.09 వేలమంది దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో 6.5 వేల ఇన్‌స్టలేషన్లు పూర్తయ్యాయన్నారు. మొత్తం లోడ్ 24,339 కిలోవాట్స్‌గా వివరించారు. అలాగే, ఈ పథకం ద్వారా కేంద్రం ఒక్కో కిలోవాట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు రాయితీ ఇస్తోందన్నారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంకపై ప్రజల్లో అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్లు మరియు ఇన్‌స్టలేషన్లు పెరిగేలా చూడాలని సూచించారు. ఈ పథకంలో భాగంగా లబ్దిదారులకు ఏపీఈపీడీసీఎల్ కింద రూ.10.88 కోట్లు, ఏపీసీపీడీసీఎల్ కింద రూ.7.74 కోట్లు, ఏపీఎస్పీడీసీఎల్ కింద రూ.6.64 కోట్లను మొత్తంగా రూ.25.27 కోట్లను సబ్సిడీగా విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల కోసం గృహోపకరణాల కింద ఉచితంగా ఇన్‌స్టలేషన్‌లను చేపట్టాలని యోచిస్తోందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీఈపీడీసీఎల్ కింద 6,77,146 మంది, ఏపీసీపీడీసీఎల్ కింద 5,9,587మంది, ఏపీఎస్పీడీసీఎల్ కింద 7,42,947 మంది మొత్తంగా 20,17,947 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులున్నారు. వీరితో రిజిస్ట్రేషన్ చేస్తే ఒక గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల రూఫ్ టాప్ సోలార్ ఇన్‌స్టలేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని సూచించారు.

ఇక, పీఎం కుసుమ్ కింద 3 స్కీమ్స్ ఉన్నాయని, మనం కాంపోనెంట్-సీ కింద మొత్తం 3,725 మెగావాట్ల సామర్థ్యంతో వ్యవసాయ ఫీడర్లను సోలరైజ్ చేయడానికి ప్రతిపాదించామన్నారు. 0.5 నుండి 5 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపనకు ఒక మెగావాట్‌కు సంబంధించి ప్రభుత్వానికి చెందిన 5 ఎకరాలను గుర్తించాలని సూచించారు.

### డిస్ట్రిక్ట్ ఎలక్ట్రిసిటీ కమిటీలు, ఆర్డీఎస్ఎస్

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లా విద్యుత్ కమిటీలను నోటిఫై చేసింది.

జిల్లాల్లో విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాల సమగ్రాభివృద్ధిని సమీక్షించడానికి, సమన్వయం చేయడానికి కమిటీలు కనీసం మూడు నెలలకు ఒకసారి జిల్లా కేంద్ర కార్యాలయంలో కాలానుగుణంగా సమావేశమవ్వాలి.

జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించి సకాలంలో మినిట్స్ జారీ చేయాలి.

బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్స్ -ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024

రిలయన్స్ సంస్థ పెట్టుబడులకు ముందుకు వచ్చింది.

మూలధన సబ్సిడీ.. సీబీజీ ప్లాంట్ ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌సీఐ)పై 20శాతం కేపిటల్ సబ్సిడీ గరిష్టానికి లోబడి ఉంటుంది.

విద్యుత్ డ్యూటీ: సీఓడీ నుండి ఐదేళ్ల కాలానికి సీబీజీ ఉత్పత్తి కోసం వినియోగించే విద్యుత్‌కు 100శాతం విద్యుత్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్.

ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ప్రకారం సీబీజీ ప్లాంట్‌లను ఏర్పాటుకు ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు లీజు చొప్పున వ్యర్థ భూములను కేటాయించాలి. కలెక్టర్లు భూములున్నాయని ముందుకు వస్తే చాలా సంతోషం.

### సోలార్ పార్క్స్:

5,853 ఎకాల్లో వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో అనంతపురం అల్ట్రా మెగా సోలార్ పార్క్, 2,801 ఎకరాల్లో 500మెగావాట్ల సామర్థ్యంతో గాలివీడు సోలార్ పార్క్, 5,570 ఎకరాల్లో 1,000 మెగావాట్ల సామర్థ్యంతో కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్క్ 2,873 ఎకరాల్లో 500మెగావాట్ల సామర్థ్యంతో అనంతపురం-2 అల్ట్రా మెగా సోలార్ పార్క్ (తలారి చెరువు), 5,944ఎకరాల్లో 1,000మెగావాట్ల సామర్థ్యంతో కడప అల్ట్రా మెగా సోలార్ పార్క్స్ ఏర్పాటు.

### న్యూ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్స్

1000 మెగావాట్ల సామర్థ్యంతో ప్రకాశం జిల్లా దొనకొండలో, 1,000 మెగావాట్ల సామర్థ్యంతో ప్రకాశం జిల్లా సీఎస్ పురంలో, 500 మెగావాట్ల సామర్థ్యంతో శ్రీసత్యసాయి జిల్లా ఎన్.పి.కుంటలో, 1,000 మెగావాట్ల సామర్థ్యంతో శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో సోలార్ పార్కుల ఏర్పాటు.

ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ప్రకారం ఇప్పటికే ఉన్న హైవే కనెక్టివిటీతోపాటు రామాయపట్నం పోర్ట్‌కి సులభంగా యాక్సెస్ జరిగేలా తగిన భూమిని గుర్తించాలని ప్రజెంటేషన్ ఇచ్చారు.

# రెవెన్యూపై నమ్మకం పెంచండి

- భూఅక్రమాలను సరిదిద్దడం ప్రభుత్వ బాధ్యత
- వ్యవస్థ పునర్నిర్మాణాన్ని ఛాలెంజ్‌గా తీసుకుంటున్నా
- కలెక్టరు, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీలతో టాస్క్ ఫోర్సు
- గత పాలకుల వైఫల్యానికి రూ.37 కోట్లు మూల్యం
- తప్పు చేస్తే శిక్ష తప్పదన్న భయం వచ్చేలా పనిచేయాలి.
- రెవిన్యూ వ్యవస్థపై సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): రెవెన్యూ వ్యవస్థలపట్ల ప్రజల్లో నమ్మకాన్ని పునర్నిర్మించాలని జిల్లా కలెక్టర్లకు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.కలెక్టర్ల సదస్సులో రెవెన్యూశాఖపై ఇచ్చిన ప్రజెంటేషన్‌పై ఆయన స్పందిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, ఇప్పుడు ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతూ వస్తోందన్నారు. అయితే అన్ని వ్యవస్థలను గాడిన పెట్టడం ఒక ఎత్తయితే, ఒక్క రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టడం మరో ఎత్తన్నారు. ప్రభుత్వంలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో జరిగిన తప్పులు, అవకతవకలు అన్నీ ఇన్నీ కావని అన్నారు. పాలకులు వస్తుంటారు, వెళుతుంటారు.కానీ భూమి, ప్రజల ఆస్తి శాశ్వతమని, అది వారి భవిష్యత్తు తరాలకు కూడా ఆధారమన్నారు. అలాంటి భూమి పత్రాలపై, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ పాలకుడు బొమ్మలు వేసుకున్నారన్నారు. వాటిని తొలగించడానికి ఇప్పుడు ప్రజలు పన్నులు రూపంలో చెల్లించిన ప్రజాధనం రూ.37 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. ఫ్రీ హోల్డ్ భూములను కాజేశారు. ఎన్ఆర్ఐలకు వారి తల్లిదండ్రులిచ్చిన ఆస్తులూ కాజేశారు. వారిని భయభ్రాంతులకు గురి చేశారు. లోపభూయిష్టమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తెచ్చి పట్టాదారు పాసు పుస్తకాలపై వాళ్ల బొమ్మలు వేసుకున్నారు. ఇప్పుడు మనం వీటన్నిటినీ చక్కదిద్ది, భూమిని పోగొట్టుకున్న అభాగ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వానికి వచ్చిన ఫిర్యాదుల్లో దాదాపు 70 శాతం ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయన్నారు. ప్రధానంగా కడప, తిరుపతి, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అక్రమాలు ఎక్కువగా జరిగాయని తెలిపారు. ఇప్పుడు ఈ తప్పులన్నీ సరిచేసి తప్పు చేసినవారికి చట్ట ప్రకారం శిక్షపడేలా చేయాలని,బాధితుల్లో ఒక నమ్మకం కల్పించాలన్నారు. పోలీసులకు అందుతున్న ఫిర్యాదుల్లో సైతం 50శాతం ఫిర్యాదులు రెవెన్యూ విభానికి సంబంధించినవే ఉన్నాయని, వీటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టరు, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీలతో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి పరిష్కరించాలన్నారు. రికార్డులన్నీ పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ వ్యవస్థ అత్యుత్తమమైందని, బ్రిటిషువారు ఎంతో పగడ్బందీగా ఈ వ్యవస్థను నిర్వహించారని సీఎం తెలిపారు. అలాంటి వ్యవస్థపై మనం మళ్లీ నమ్మకాన్ని రీబిల్డ్ చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలు, వచ్చిన ఫిర్యాదులపై ఒక కాల పరిమితి పెట్టుకుని అధికారులు ఒక లాజికల్ ముగింపుకు రావాలన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును విచారించి అందులో వాస్తవాన్ని నిర్ధారించాలన్నారు. కట్టుదిట్టమైన చట్టాలు తెచ్చాం, వాటిని సమర్థంగా వినియోగించుకుని తప్పు చేసినవారికి శిక్ష తప్పదనే భావన కల్పించి భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి తప్పుచేయకుండా భయపడేలా చేయాలన్నారు. అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### రెవెన్యూ ప్రతిష్టను పునరుద్ధరించాలి

రెవెన్యూ శాఖ పట్ల ప్రజల్లో సన్నగిల్లిన నమ్మకాన్ని మళ్లీ నిలబెట్టడానికి రెవెన్యూ సదస్సులు మంచి అవకాశమని రెవెన్యూ,సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. కలెక్టర్ల సదస్సులో రెండోరోజు గురువారం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు వచ్చిన ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్లకు విశేష అధికారాలున్నాయని, తమ పవర్ ఏంటో చూపించాల్సిన తరుణం వచ్చిందన్నారు. హనుమంతుడి శక్తి ఏంటో హనుమంతుడికి తెలీదన్నట్లు చాలా మంది కలెక్టర్లకు తాము ఎంత శక్తిమంతులో తెలీదనే రీతిలో ఉన్నారని చమత్కరించారు. తల్లిదండ్రుల నుంచి భూములు రాయించుకుని వీధుల్లో వదిలేసిన బిడ్డలను విచారించి వారిని నెల రోజులు జైల్లో పెట్టగల అధికారం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ఇలాంటి చట్టాలను అధికారులు సమర్థంగా వినియోగిస్తే వీధుల్లో అనాథలుగా తిరిగే తల్లిదండ్రులు కనిపించరని అన్నారు.

### డిజిటల్ కీ వేరొకరికి ఇవ్వొద్దు

జిల్లాల్లో ఎమ్మార్వోలు ఎవ్వరూ కూడా తమ డిజిటల్ కీ ని ఇతరులకు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మార్వోలు తమ డిజిటల్ కీ ని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చి వారిపైన ఆధారపడి పని చేయించిన దాఖలాలు ఉన్నాయని చెప్పారు. అలా ఎవరైనా చేస్తే వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్లు పరిశీలన జరపాలన్నారు. అన్ని ఎమ్మార్వో ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిఘా కెమెరాలు పెట్టామన్నారు. జిల్లా కలెక్టర్లు ఫేస్ ఆఫ్ ది గవర్నమెంటు లాంటి వారన్నారు. కలెక్టర్లు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. మీ అధికారాలన్నీ ఉపయోగించి మళ్లీ రెవెన్యూ శాఖ ప్రతిష్టను పునరుద్ధరించాలని కలెక్టర్లను సిసోడియా కోరారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ
# ఇళ్లు, స్థలాలు

- కేంద్రం నుంచి సకాలంలో నిధులు సాధిస్తాం
- గృహ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూస్తాం
- కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రెండోరోజు గురువారం సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో గృహనిర్మాణ శాఖపై సమీక్షలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి సకాలంలో నిధులు రాబట్టి గృహ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూస్తామని వివరించారు.

### నెలాఖరు నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం

గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ డిసెంబర్ 2024 నాటికి రాష్ట్రంలో లక్ష ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇంటి తాళం చెవులు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతులమీదుగా చేపట్టాలని నిర్ణయించాం. లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన, చేసిన పనులకు బిల్లుల పెండింగ్ వంటి అంశాలను కేంద్రగృహ నిర్మాణ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనికి సంబంధించి వచ్చే బడ్జెట్‌లో తప్పక కేటాయిస్తామని చెప్పారని వివరించారు.

### ఆగస్టు నాటికి 84,068 ఇళ్ల నిర్మాణం పూర్తి

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హౌసింగ్) అజయ్‌జైన్ తన శాఖలో పురోగతిపై వివరించారు. 2024 ఆగస్టు నాటికి 84,068 ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. సెప్టెంబర్ 28న మన ఇళ్లు - మన గౌరవం పేరుతో ప్రత్యేక కార్యక్రమం, అక్టోబర్ 21, 22 తేదీల్లో గుంటూరులో పీఎంఏవై గ్రామీణ్ 2.0 రీజనల్ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో పీఎంఏవై అర్బన్ 2.0 పథకం అమలుకు శ్రీకారం చుట్టామని, డిసెంబర్ 2024 చివరి నాటికి లక్ష మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఇంటి తాళం అందజేయడం జరుగుతుందని వివరించారు. హౌసింగ్ ప్రోగ్రామ్ నిమిత్తం నాణ్యత పరీక్ష కోసం డ్రోన్‌ల వినూత్న వినియోగంపై విశాఖపట్నం, వైఎస్ఆర్ కడపలో పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మార్చి 2026 నాటికి 7.95లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇళ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వ ఇసుక పాలసీకి స్వస్తి పలికి కొత్త ఇసుక పాలసీని అనుసరిస్తున్నాం. ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రూ.35 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలు అందజేస్తున్నట్లు వివరించారు. గృహ నిర్మాణంపై జిల్లాలవారీగా, మండలాలవారీగా, క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కొన్ని జిల్లాల్లో అప్రోచ్, ఇంటర్నల్ రోడ్స్ డ్యామేజీ సమస్యగా మారిందని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో సబ్ ప్లాన్ కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు సహాయం అందిస్తున్నామని వివరించారు. డిసెంబర్ 2024 నుంచి మే 2025 వరకు పీక్ వర్కింగ్ సీజన్‌గా భావించి జిల్లా కలెక్టర్లు వారానికోసారి సమీక్షలు, క్షేత్ర సందర్శన కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలని సూచించారు.

# జిల్లాల టార్గెట్ జాబ్స్!

- ఉద్యోగ కల్పనే ప్రాతిపదిక కావాలి
- ఈసారి ఎన్ని ఉద్యోగాలు కల్పించామన్న వివరాలతో రావాలి
- నియోజకవర్గానికొక ఇండస్ట్రియల్ పార్కు లక్ష్యం
- ఏర్పాటులో రైతులను భాగస్వాములను చేయండి
- అంతిమ లబ్ధిదారులుగా వారుండేలా ప్రోత్సహించండి
- పరిశ్రమలకు అనుమతుల విషయంలో అసలత్వం తగదు
- గతంలో పారిశ్రామికవేత్తలు ఏపీవైపు చూడాలంటే భయపడ్డారు
- ఆ పరిస్థితిని పోగొట్టి అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం..
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



అమరావతి (చైతన్య రథం): ప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామన్న ప్రాతిపదికన కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రెండోరోజు కలెక్టర్ల సదస్సులో భాగంగా పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతిజిల్లాలోనూ ఎన్నిపెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు.

పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాలపట్ల కలెక్టర్లు శ్రద్ధకనబరచక పోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించక పోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.

### రైతులను భాగస్వాములను చేయండి

జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని సీఎం సూచించారు.

రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడువారిని భాగస్వాములనుచేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ధిపొందేలా కలె క్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూసేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

### అనుమతుల జాప్యం తగదు

పరిశ్రమలకు అనుమతులుమంజూరు చేయడంలో అధికారులు,జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదన్నారు.జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుందని అన్నారు. కొన్ని పెద్ద పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరునెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు.

### అనుకూల వాతావరణం కల్పించాలి

గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామివేత్తలు బయపడే పరిస్థితులు నెల కొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు.పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టిన వారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయా రు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదనవ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడి ప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టు బడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావర ణం కల్పిస్తున్నాం.అలాంటి అనుకూల వాతావర ణాన్ని పునర్నిమించేందుకు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు సూచించారు.

### భూసేకరణలో కలెక్టర్లదే కీలక పాత్ర: యువరాజ్

జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూసేకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్లదే కీల కపాత్ర అని పరిశ్రమలశాఖ కార్యదర్శి యువ రాజ్ తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. ప్రతి కుటుంబా నికో పారిశ్రామికవేత్త అనేనినాదంతో ప్రభుత్వం ముందుకెళుతోందని,దీనిని సాధిండంలో భాగం గా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలపై సర్వే చేస్తున్నామని, అది జిల్లాల్లో సవ్యంగా జరిగేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో 1.40కోట్ల కుటుంబాలున్నాయని, అలాగే 34 లక్షల ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు.దీనిపైన క్షేత్రస్థాయిలో సర్వే జరి గేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఐటీ పార్కుల కొరకు భూములు గుర్తించండి

రాష్ట్రంలో పెద్దఎత్తున ఐటీ పార్కులు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి సంబంధించి భూములు గుర్తించడానికి కలెక్టర్లు పనిచేయాలన్నారు. విశాఖపట్నంలోని మధురవాడ,కాపులుప్పాడలో 200ఎకరాల్లో ఐటీపార్కు ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించిన స్థలాన్ని గుర్తించాలన్నారు.అలాగే మంగళగిరిలో ఐటీ పార్కు ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల స్థలం గుర్తించాలన్నారు. కడపలోని కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యాన్యు ఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే తిరుపతిలో కూడా ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ కొరకు 500ఎకరాల స్థలం గుర్తించే అంశంపైనా ఆ జిల్లా కలెక్టరు ప్రయత్నించాలని కోరారు. అలాగే తిరుపతి నగ ర పరిధిలో ఐటీ పార్కు ఏర్పాటుకు 50 ఎకరాల స్థలం కావాలన్నారు. తిరుపతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటుకు అవసరమైన 15 ఎకరాల స్థలాన్ని కూడా వెంటనే గుర్తించాలని కోరారు.

## పర్యాటక పెట్టుబడులు..
# రూ.6.5 వేల కోట్లు!

- పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరుగా ప్రణాళిక
- రాష్ట్రంలోని 'ప్రత్యేకత'కు ప్రాచుర్యం కల్పించండి
- శాంతి భద్రతలూ.. పర్యాటకానికీ కీలకం
- భద్రతలేని చోటుకి పర్యాటకులు రారు
- రానున్న ఆరు నెలల్లో కార్యాచరణకు సిద్ధంకండి
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశాలు...
- పర్యాటకరంగ అభివృద్ధిపై దిశానిర్దేశం

అమరావతి(చైతన్యరథం): పర్యాటకరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రగతిశీల ప్రణాళికలు మంచి ఫలితాలనే ఇస్తున్నాయి. అన్ని వ్యవస్థల తోపాటు గత ఐదేళ్లలో పర్యాటక రంగాన్నీ వైకాపా పాలకులు నిర్వీర్యంచేసిన నేపథ్యంలో..కూటమి ప్రభుత్వం శరవేగంగా తీసుకున్న నిర్ణయాలు మంచి ఫలితాలను అందిస్తున్నాయి. రెండోరోజు జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబుకు అధికార్లు అందించిన నివేదిక ప్రకారం గత ఆర్నెల్ల కాలంలో రూ.ఆరువేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేందుకు రంగం సిద్ధమైంది. అధికారులు అందించిన లెక్కల ప్రకారం.. క్లబ్ మహింద్రా రూ.1000కోట్లు, ఒబెరాయ్ రూ.2100 కోట్లు, తాజ్ హోటల్స్ రూ.428కోట్లు, రాడిసన్ రూ.1250 కోట్లు, అట్మోస్ఫియర్ రూ.1200 కోట్లు, ఫోర్ సీజన్స్ రూ.200కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తంచేశాయి.

కలెక్టర్ల సదస్సులో పర్యాటక రంగాన్ని సీఎం చంద్రబాబు సమీక్షిస్తూ.. రాష్ట్రానికి టూరిజాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు కలెక్టర్లంతా నిర్దుష్ట ప్రణాళికలతో పనిచేయాలని సూచించారు. ఏపీలో ఉన్నన్ని అద్భుత ప్రదేశాలు ప్రపంచంలో మరెక్కడా లేవంటూనే.. ఆయా ప్రాంతాలకు మరింత ప్రాచుర్యం కల్పించేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. పర్యా టకరంగ అభివృద్ధికి ఆప్రాంతంలోని శాంతి భద్రతలు కీలకమని అంటూనే.. భద్రతలేని చోటుకి పర్యాటకులు వచ్చేందుకు ఇష్టపడరని చంద్రబాబు హెచ్చరించారు. జిల్లాల్లోని శాంత్రి భద్రతలపైనా ప్రధానంగా దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు.

పర్యాటకరంగ అభివృద్ధికి వచ్చే ఆరునెలల్లో కార్యాచరణ మొదలు కావాలని, నిర్దుష్ట ప్రణాళికల అమలుకు సన్నద్ధం కావాలని కలెక్టర్లకు చంద్రబాబు పిలుపునిచ్చారు. సమావేశంలో టూరిజం అభివృద్ధికి తగులక్ష్యాలను నిర్దేశిస్తూ.. ప్రపంచస్థాయి హోటల్స్ రాష్ట్రానికి వచ్చేలా ఆకర్షణీయ ప్రణాళికలు అమలు చేయాలని, ఏపీ వంటకాలను ప్రోత్సహించడం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టి పర్యాటకులను ఆకర్షించాలని చంద్రబాబు సూచించారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించుకుని విస్తృత ప్రచారం కల్పించాలని మార్గనిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటకరంగ ప్రగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆంధ్రా టూరిజం పాలసీకి కేంద్రం నుంచి ప్రశంసలు అందాయని, దేశంలో అత్యుత్తమైన పాలసీగా ఏపీ టూరిజం పాలసీని కేంద్రం గుర్తించిందని వివరించారు. రాష్ట్రం అనుసరిస్తోన్న విధానం.. పెద్ద గ్రూపుల పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తోందని, ఒబెరాయ్, తాజ్, మహింద్రా, మేఫైర్ వంటి సంస్థలు పర్యాటకంపై పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సుకతతో ఉన్నాయని వివరించారు. సీఆర్డీయే మాస్టర్ ప్లాన్ ప్రకారం ఐదు స్టార్ హోటళ్లకు సంబంధించి ఏర్పాట్లు చేపట్టాల్సి ఉందని అధికారులు వివరించారు.

### ఈవెంట్స్ క్యాలెండర్ మరియు బ్రాండింగ్

ఈవెంట్స్ క్యాలెండర్ సిద్ధమైందని, బ్రాండింగ్ కోసం ఏజెన్సీ నియామకం పూర్తైనట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.సంప్రదాయాలు, కళలు, పండుగలకు ప్రాచుర్యం కల్పించేందుకు ఏడాది పొడవునా ఈవెంట్స్ ప్లాన్ చేసుకోవడంపై దృష్టి పెట్టామన్నారు. రాష్ట్రంలో పర్యాటకరంగ ప్రగతికి ఏడు గమ్యస్థానాలు గుర్తించినట్టు వివరిస్తూ.. విశాఖపట్నం; అరకు-లంబసింగి;రాజమంద్రి; అమరావతి; శ్రీశైలం; గండికోట; తిరుపతి ప్రాంతాలను పేర్కొన్నారు. పాలసీలో 25 థీమ్ ఆధారిత పర్యాటక మార్గాలు చేర్చారు. 2025 ఫిబ్రవరి నాటికి డీపీఆర్‌లు సిద్ధమవుతాయన్నారు.

### ప్రాజెక్టులు, ఫండింగ్:

సాస్కి స్కీం కింద రూ.172.35 కోట్లతో గండికోట, అఖండ గోదావరి పనులు.

స్వదేశ్ దర్శన్ 2.0, సాస్కి స్కీం క్రింద రూ.250 కోట్ల పెట్టుబడులు.

శ్రీశైలం, అమరావతి, బీచ్ కారిడార్ల అభివృద్ధి.

అరకు-లంబసింగి, కోనసీమ, పాపికొండలు అభివృద్ధి పనులు ప్రారంభం.

భారీఎత్తున పెట్టుబడులు మరియు ఉద్యోగాలు.

రూ.6.5వేల కోట్ల పెట్టుబడులతో హోటళ్లు, రిసార్టుల ఏర్పాటు.

25 వేలకుపైగా ఉద్యోగాల కల్పనకు లక్ష్యం.

# స్మార్ట్ పోలీస్! ఫ్రెండ్లీ పోలీసింగ్!!

- రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణే కీలకం
- మత్తుపై ఉక్కుపాదం మోపండి
- నేర నియంత్రణలో సాంకేతికత సాయం
- యాక్సిడెంట్ ప్రోన్‌పై దృష్టి పెట్టండి
- రాష్ట్ర పోలీస్‌కు సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వ పాలనతో ప్రజానమ్మకానికి దూరమైన పోలీస్ శాఖ.. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజా నమ్మకాన్ని చూరగొనాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. మహిళలు, చిన్నారుల రక్షణకు పోలీసింగ్ ఫెన్సింగ్ కావాలన్నారు. యువత డ్రగ్స్, గంజాయిలాంటి మత్తుబారిన పడకుండా నిఘా పెంచాలన్నారు. సైబర్ సేఫ్టీ, మిస్సింగ్ కేసులు, రహదారి భద్రత, ఆస్తుల పరిరక్షణవంటి అంశాలపై రాష్ట్ర పోలీసులు ప్రధానంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. గడిచిన ఆరు నెలల్లో రాష్ట్రంలో నేరాలు తగ్గి, పోలీసింగ్‌పై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. సీసీ టీవీలు, డ్రోన్లు, ఏఎఫ్ఐఎస్, ఏఐవంటి అత్యాధునిక సాంకేతికత వినియోగించుకుని స్మార్ట్ పోలీసింగ్ అలవర్చుకోవాలన్నారు. రాష్ట్రంలో రానున్న మూడు మాసాల్లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులోకి రావాలని, నేరాల నియంత్రణలో సాంకేతికతను పూర్తిగా వినియోగించాలన్నారు. పబ్లిక్ స్థలాలు, ప్రార్థనా మందిరాలు, షాపింగ్ మాల్స్ తదితరచోట్ల సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి రియల్ టైం మానిటరింగ్ చేయాలన్నారు. సీసీ కెమెరాలు కవరేజి లేనిచోట్ల డ్రోన్ల ద్వారా పర్యవేక్షించాలని, పోలీసులు చురుగ్గా పనిచేస్తే నేరస్తులు ఇనేక్టివ్ అవుతారని, పోలీసులు ఇనేక్టివైతే నేరస్తులు యాక్టివ్ అవుతారని, ఈ విషయాన్ని పోలీసులు గుర్తు పెట్టుకుని చురుగ్గా పని చేయాలని సూచించారు. గతంలో నేరస్తులను నేరస్తులుగానే చూశాం... కానీ నేడు నేరస్తులు రాజకీయ ముసుగులో పని చేస్తున్నారని హెచ్చరిస్తూ.. నేరాల నియంత్రణలో సైబర్ సెక్యూరిటీ విభాగం క్రియాశీలకం కావాలన్నారు. నేరస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలని, రాష్ట్రంలో వివిధ యాక్సిడెంట్ హాట్‌స్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు.

### శాంతి భద్రతలపై డీజీపీ పవర్ ప్రజెంటేషన్

- రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ ద్వారకాతిరుమల రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అందులోని ముఖ్యాంశాలు.. రాష్ట్రంలో క్రైమ్ హాట్‌స్పాట్స్, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో ఇప్పటివరకు 15,587 కెమేరాలు ఏర్పాటు. వీటి ఆధారంగా 1,330 కేసుల గుర్తింపు.
- కృష్ణా జిల్లా కంకిపాడులో సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా పట్టుబడ్డ బైక్ దొంగలు. రూ.20 లక్షల విలువైన 38 బైకులు స్వాధీనం. సీసీ టీవీ కెమేరాల కారణంగా కేవలం ఒక్క హెడ్ కానిస్టేబుల్ పర్యవేక్షణతో దొంగల గుర్తింపు.
- ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ వినియోగించుకోవడం ద్వారా ఇట్టే పట్టుబడుతున్న నేరగాళ్లు.
- తిరుపతిలో ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య.. పాలకొల్లులో 73 ఏళ్ల వృద్ధురాలిపై హత్యాచారం వంటి కేసులను సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్.
- 1,238 రౌడీ షీట్లు, 215 డ్రగ్ సస్పెక్ట్ షీట్లు నమోదు, 858 క్రైమ్ హాటస్పాట్స్ గుర్తింపు.
- రాష్ట్రంలో ఆరు నెలల్లో 7.78 శాతం తగ్గిన హత్యలు, 8.47 శాతం తగ్గిన దాడులు.
- ఏలూరు జిల్లా పోలీసులు 25మంది నిందితులు దొంగిలించిన 251 బైకులను స్వాధీనం చేసుకున్నారు.
- ఆధ్యాత్మిక క్షేత్రాలు, మతపరమైన ప్రదేశాల్లో నేరాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ.
- ఒక్క శ్రీకాకుళం జిల్లాలో 38 ఆలాయాలను కొల్లగొట్టిన దొంగల నుంచి రూ. 1.72 కోట్లు రికవరీ. 120 కేసులు నమోదు.
- మూడేళ్ల నుంచి నిర్మానుష్యంగా ఉండే పవిత్ర ఆలయాలను టార్గెట్ చేసుకుని ఏపీ, తెలంగాణలోని 43 ఆలయాల్లో దొంగతనం చేసి పట్టుబడ్డ ముగ్గురు నిందితులు.
- వైట్ కాలర్ నేరగాళ్లు, సైబర్ క్రైమ్‌కి పాల్పడే వాళ్లనుంచి రూ. కోట్లల్లో రికవరీ.
- డిజిటల్ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న నిందితులపైనా ఫోకస్.
- విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం కోసం రాష్ట్రంలో సైబర్ అవేర్‌నెస్ డ్రైవ్.
- సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగతంగా టార్గెట్ చేసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నవారిపై ఇప్పటివరకు 572 కేసులు నమోదు. 210మంది అరెస్ట్. 345 మంది హ్యాండ్లర్లు గుర్తింపు.
- రాష్ట్రంలో మహిళలపై ఆరునెలలుగా 10.76 శాతం తగ్గిన నేరాలు.
- 4,988 మంది మిస్సింగ్ కేసులను ఛేధించారు. 1,350 మంది యువతులను కాపాడటం జరిగింది.
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి మాఫియాకు చెక్ పెట్టేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు. ఈగల్ ద్వారా పర్యవేక్షణ. డ్రోన్లు, శాటిలైట్ దృశ్యాల ద్వారా గంజాయి సాగు గుర్తింపు.
- ఇప్పటివరకు 14,787 కిలోల గంజాయి సీజ్. 627మంది రాష్ట్ర-అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్ట్.
- రాష్ట్రంలో యువత డ్రగ్స్‌కి బానిసకాకుండా సంకల్పం పేరుతో 'బీ స్మార్ట్ -డోంట్ స్టార్ట్' నినాదంతో అవగాహనా కార్యక్రమాలు. 321 కాలేజీల్లోని 37 వేలమంది విద్యార్థుల్లోనూ, 900 కార్యక్రమాలు ద్వారా 75 వేల మందిలో చైతన్యం నింపడం జరిగింది.
- రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 7.96 శాతం తగ్గాయి.
- 'ఇన్ విజిబుల్ పోలీస్, విజిబుల్ పోలీసింగ్'
- డ్రోన్ల సాయంతో ఈవ్ టీజర్ల గుర్తింపు, ఇసుక రీచ్‌ల పర్యవేక్షణ, రహదారులపై ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరణ, బహిరంగ సమావేశాల్లో ప్రమాదాలు తలెత్తకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోంది.
- రహదారుల భద్రత. ప్రాణం విలువ తెలిసేలా వినూత్నంగా ప్రచారం. దీంతో రహదారులపై ప్రమాదాలు 4.5 శాతం తగ్గాయి.
- 11.4 లక్షల మంది ఫింగర్ ప్రింట్లు సేకరించడం ద్వారా నేరాల నియంత్రణ. రూ.7.2 కోట్ల విలువైన ఆస్తుల రికవరీ.
- ఏఐ టూల్‌ని విస్తృతంగా వినియోగించడం ద్వారా రాష్ట్రంలో స్మార్ట్ పోలీసింగ్.
- దేశంలో తొలిసారి పోలీస్ విభాగం కోసం ప్రత్యేకంగా ఏఐ యాప్ అభివృద్ధి.
- సీసీ టీవీ నెట్‌వర్క్ మరింత బలోపేతం చేసేలా ప్రణాళికలు సిద్ధం.

# అమరావతి @ రూ.20.5వేల కోట్లు

- ప్రజా రాజధానే యువతకు ఉపాధి దేవాలయం
- విశాఖ, తిరుపతి, అమరావతి నగరాలపై ప్రత్యేక ఫోకస్
- నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం
- పలు నాలెడ్జి ఎకానమీ యూనివర్శిటీలు రాష్ట్రానికి వస్తున్నాయి.
- టాప్ 10 వర్శిటీలు, టాప్ 10 ఆసుపత్రులు రానున్నాయి
- రాజధాని అమరావతిపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- నిర్మాణ పనులపై సీఆర్డీఏ కమిషనర్ ప్రజెంటేషన్

అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి రూ.20,500 కోట్లకు సీఆర్డీఏ అథారిటీ ద్వారా పరిపాలనా ఆమోదం తీసుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండోరోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులను చంద్రబాబు సమీక్షించారు. ఇప్పటి వరకు అమరావతి రాజధాని నిర్మాణపనులకు సంబంధించి రూ.31వేలకోట్ల టైఅప్ చేశామని, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడిబి) నిన్న జరిగిన బోర్డు సమావేశంలో అమరావతి రాజధానికి రూ.15000 కోట్ల రుణం మంజూరుకు ఆమోదం తెలిపిందని అన్నారు. అమరావతి రాజధాని పరిధిలోని ఆర్-5 జోన్‌లో గత ప్రభుత్వం 50,793మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టగా వారికి సంబంధిత జిల్లాల్లోనే ఇళ్లు ఇచ్చేందుకు వీలుగా అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్లను కోరారు. గత ఐదేళ్ల పనులను పట్టించుకోకపోవడం వల్ల రాజధాని నిర్మాణంలో సమస్యలు ఏర్పడ్డాయని, ప్రస్తుతం ఏపీ సీఆర్డీఏ పరిధిని యధాతథ స్థితికి తీసుకురావడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లకు వివరించారు.

### 1.38 లక్షల బీసీలకు లబ్ధి

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లోనే బీసీ సంక్షేమశాఖపై మాట్లాడుతూ.. కార్పొరేషన్‌కు కేటాయించిన రూ.1878 కోట్లతో 1.38లక్షల బీసీలకు లబ్ధి చేకూరుతుందని సీఎం స్పష్టం చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఆయా కులాల సాధికారతకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ఎంఎల్‌ఏలు సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేయాలని సీఎం ఆదేశించారు. అంతకుముందు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పి భాస్కర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తూ రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల మరమ్మతులు నిర్వహించాలని అన్నారు. బీసీ భవన్‌లకు భూమి కేటాయించాలని, రాష్ట్రంలో 107బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా వాటిలో 46 పాఠశాలలకు ఇంకా సొంత భవనాలు నిర్మించాల్సి ఉందని అందుకు



తగిన నిధులుకేటాయించాలని కోరారు. 26 జిల్లాల్లో బీసీ స్టడీ సర్కిల్స్‌ను ప్రారంభించామని తెలిపారు. బీసీ కార్పొరేషన్‌కు ఈఏడాది రూ.1878కోట్లు కేటాయించారని, దానివల్ల 138 బీసీ కులాలకు చెందిన లక్షా 33వేల మంది లబ్ధిదారులకు లబ్ధి కలుగుతుందని చెప్పారు. ఈడబ్ల్యుఎస్, కాపు కార్పొ రేషన్‌లకు కూడా తగిన నిధులు కేటాయించారని వివరించారు.

### రహదారులపై కాంప్రమైజ్ కావొద్దు

రాష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో రాజీ పడొద్దని,రెండేళ్లలోపు పనులు పూర్తిచేయాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రహదారులు భవనాల శాఖలో జరుగుతున్న ప్రగతి గురించి అధికారులు ఇచ్చిన ప్రజెంటేషన్‌పై సీం మాట్లాడారు. రహదారులు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని, దీనిపైన రాజీలేకుండా పనిచేయాలన్నారు.స్టేట్ హైవైస్, నేషనల్ హైవేస్ ప్రాజెక్టలకు సంబంధించి జరుగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్లు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించాలన్నారు. రహదారుల నిర్మాణానికి రూ.65వేల కోట్లమేర ఖర్చు చేస్తున్నామని, రహదారుల నిర్మాణాలకు సంబంధించి ఎక్కడా ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఆ ప్రకారం అధికారులు పనిచేయాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ 2026డిసెంబరు నాటికి రహదారుల నిర్మాణాలకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిందేనన్నారు. రహదారులు కాలపరిమితిలోపు పూర్తి చేస్తే అధికారులు, ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని చెప్పారు.

### సంక్రాంతికి గుంతలులేని రహదారులు

సంక్రాంతికల్లా రాష్ట్రంలో గుంతల రహిత రహదారుల లక్ష్యాన్ని పూర్తి చేస్తామని రహదారులు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే చెప్పారు. రహదారుల్లో గుంతలు పూడ్చి మరమమమతులు చేయడానికి ప్రభుత్వం రూ. 860 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. మొత్తం 21,057 కిలో మీటర్ల మేర రహదారుల్లో గుంతలు పూడ్చే పనులు సాగుతున్నాయని, అందులో ఇప్పటికే 3293 కిలో మీటర్లు పనులు పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో స్టేట్ హైవేస్‌ని పీపీపీ మోడల్‌లో 10,200 కిలోమీటర్లు అభివృద్ధి చేస్తామన్నారు. ఆయా జిల్లాలో జరుగుతున్న రహదారుల నిర్మాణ పనులకు సంబంధించి ఎదరయ్యే భూసేకరణ సమస్యలపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఆరోగ్య శాఖను సీఎం చంద్రబాబు సమీక్షించారు.

# పింఛను అనర్హులపై వేటు

- హైబ్రిడ్ విధానంతో కట్టుదిట్టమైన పరిశీలన
- ఫిజికల్ వెరిఫికేషన్ కలెక్టర్ల బాధ్యత
- సదరం సర్టిఫికెట్లపైనా దృష్టిపెట్టండి
- ఉపాధి నిధులను సద్వినియోగపర్చాలి
- అంతర్గత రహదార్ల అభివృద్ధి భేష్
- పారిశ్రామికవేత్తలుగా డ్వాక్రా మహిళలు
- కలెక్టర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు
- గ్రామీణాభివృద్ధిపై దిశానిర్దేశం

అమరావతి: రానున్న 3 నెలల్లో ప్రతి పింఛన్‌ను జిల్లా కలెక్టర్లు పరిశీలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. చాలామంది అనర్హులకు పింఛన్లు వెళు న్నాయంటూ మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు తగువిధంగా స్పందించారు. పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధిపై రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో వివిధ సామాజిక ఫించన్లు అర్హులకు అందేలా చూస్తూనే.. అనర్హులను తొలగించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకు సాంకేతిక, హైబ్రిడ్ విధానాలను వినియోగించి



ఫిజికల్ వెరిఫికేషన్‌తో అనర్హులను తొలగించాలన్నారు. ముఖ్యంగా వికలాంగులకు జారీ చేసే సదరం సర్టిఫికెట్ల జారీలో అక్రమాలను పూర్తిగా నివారించాలని సూచించారు. సర్టిఫికెట్లు జారీ చేసే డాక్టర్లు మెడికల్ బోర్డు మార్గదర్శకాలు సక్రమంగా పాటిస్తున్నారా? లేదా? పరిశీలించాలని, ఎక్కడైనా సదరం సర్టిఫికెట్ల జారీలో మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఓ వరమని అంటూ.. ఉపాధి నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని పెద్దఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉద్బోధించారు. 100 రోజుల పనులు పూర్తి చేస్తే మెటీరియల్ కాంపోనెంట్ కింద నిధులు వస్తాయని, వాటితో వేగవంతంగా పనులు పూర్తి చేయవచ్చని దిశానిర్దేశం చేశారు. '15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదల చేశాం. మరో రూ.1100 కోట్లు త్వరలో విడుదల కానున్నాయి. రాష్ట్రంలో సుమారు 80వేల కి.మీలు గ్రామీణ రహదార్లు ఉన్నాయి. మేజర్ పంచాయితీ రోడ్లు అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి సంతృప్తికరంగా ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, వీధి దీపాలు, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటింటి చెత్త సేకరణ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం పంచాయితీల బాధ్యతగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం, సీసరేజీ తదితర నిధులు సమీకరించి పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లుకు స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వంలో ఆ పనులన్నీ పూర్తిగా మొదలుపెట్టామని అన్నారు. డ్వాక్రా మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుమారు 30 ఏళ్ళుగా స్వయం సహాయక సంఘాల మహిళలు కేవలం పొదుపు చేయడం, బ్యాంకు రుణాలు తీసుకోవడం, చిన్న చిన్న వ్యాపారాలు చేయడానికే పరిమితమయ్యారని అంటూ.. ఇకపై ప్రతీ డ్వాక్రా మహిళను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# విద్య, నైపుణ్యం, ఉద్యోగం

- భవిష్యత్తుకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక
- నైపుణ్యాభివృద్ధిని విద్యలో భాగం చేయాలి
- సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించాలి
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు
- జీరో డ్రాపవుట్స్.. నాణ్యమైన విద్య లక్ష్యమన్న లోకేష్
- పాఠశాల విద్యాశాఖపై సచివాలయంలో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): నాలెడ్జ్ విషయంలో తెలుగు పిల్లలు నెంబర్‌వన్‌గా ఉండాలి..భవిష్యత్తుకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక మారుస్తూ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రెండోరోజు గురువారం సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో పాఠశాల విద్యాశాఖపై సమీక్షించారు. విద్యాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం ఉండాలి.. ఫంక్షనల్ యూనివర్శిటీలను తీసుకురావాలని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్, స్కిల్స్, ఎంప్లాయిమెంట్ మధ్య సమన్వయం ఉండాలన్నారు. ఒకేషన్ మీద ఫోకస్ పెట్టాలని..డిజిటల్ లెర్నింగ్స్ అన్నీ తీసుకురావాలని చెప్పారు. సమాజానికి అవసరమవుతున్న ప్రతి అంశాన్ని పరిశీలిస్తూ ముందుకు వెళ్లాలి..స్కిల్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్‌లోకి రావాలి.. స్కిల్ డెవలప్‌మెంట్‌లో రిజల్ట్ చాలా డల్‌గా ఉందని, టెక్నికల్ స్కిల్స్ పెంచాలని సూచించారు.

## జీరో డ్రాపవుట్స్.. నాణ్యమైన విద్య లక్ష్యం

**- ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్**

జీరో డ్రాప్ అవుట్స్,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యా ప్రమాణాలస్థాయి మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యం.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న చోట పిల్లల చేరికలు, చదువులు బాగున్నాయి. కలెక్టర్లందరూ వీటిపై దృష్టిసారించాలి. రాబోయే ఐదేళ్లలో విద్యార్థుల అకడమిక్ ప్రోగ్రెస్, పాఠశాలల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుంది.

మధ్యాహ్న భోజన పథకంలో పోషక విలువలు మరింతచేర్చాలి. హాస్టళ్లలో బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఉండాలి.. కచ్చితంగా శానిటేషన్ చేయాలి. గత పేరెంట్స్ మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలను అమ లు చేయాలి. కేజీ నుంచి పీజీ వరకు బెటర్ కరిక్యులమ్ ఉండాలి. గత ఐదేళ్లూ దీనిని పట్టించుకోలేదు.

## 18 పారామీటర్స్ ఆధారంగా ర్యాంకులు

పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ విద్యాశాఖలో కార్యక్రమాల పురోగతిని వివరిస్తూ విద్యాసంస్థల్లో 18అంశాల ఆధారంగా పాఠశాలలకు ర్యాంకులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మంచి కండిషన్ తరగతి గదులు, కాంపౌండ్ వాల్, ఫంక్షనల్ ఎలక్ట్రికల్/ సోలార్ ఫిక్చర్స్, నీటితో కూడిన ప్రత్యేక టాయిలెట్లు, ఆర్వో నీటి లభ్యత, వనరులతో కూడిన ప్రత్యేక లైబ్రరీ గది, సౌకర్యాలతో కూడిన ప్లేగ్రౌండ్, చెత్త బుట్టల నిర్వహణ, తరగతి గదుల్లో ఫర్నిచర్, సురక్షితమైన ల్యాబ్‌లు, తరగతి గదుల్లో హై స్పీడ్ ఇంటర్నెట్, ఫంక్షనల్ స్మార్ట్ టీవీలు/ఇంటరాక్టివ్ ప్యానెల్స్, కంప్యూటర్ ల్యాబ్స్, కిచెన్ షెడ్లు పరిశీలన జరుగుతుందని చెప్పారు. అలాగే ఈ-కంటెంట్ వినియోగం, ఒకేషనల్ ఫెసిలిటీస్,కిచెన్ గార్డెన్, ర్యాంప్‌లు, మరుగుదొడ్లు, సహాయక సాంకేతికత అంశాలపై దృష్టిసారించినట్లు తెలిపారు. 4 పారామీటర్స్ స్టూడెంట్ అటెండెన్స్ (20%),టీచర్ అటెండెన్స్(20%), ఎస్సెస్సీ పెర్ఫార్మెన్స్ (30%), సమ్మేటివ్ అసెస్‌మెంట్ రిజల్ట్స్(30%) ఆధారంగా అకడమిక్ స్టార్ రేటింగ్స్ ఇవ్వనున్నట్లు చెప్పారు.

## విద్యార్థులకు అపార్ కార్డులు

విద్యార్థులకు శాశ్వత నంబర్ ఇచ్చేందుకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ ఎకౌంట్ రిజిస్ట్రీ (అపార్) కార్డులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి 1 నుంచి 12 తరగతుల విద్యార్థులందరికీ అపార్ ఐడీలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, ఇప్పటివరకు 78 శాతం మంది విద్యార్థులకు జారీ చేసినట్లు వివరించారు. అన్ని దరఖాస్తులను పాఠశాలలో సేకరించి అన్ని రుసుములకు ఒకేసారి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో మాత్రమే ఆధార్ నవీకరణ జరగాలని సూచించారు. అలాగే ఉన్నత విద్యాశాఖ ద్వారా ఇప్పటివరకు 98 శాతం మంది విద్యార్థులకు అపార్ ఐడీలు జనరేట్ చేయడం జరిగిందని చెప్పారు. బడిఈడు పిల్లలు ఎవరూ బడి బయట ఉండకూడదన్న లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 53 యూనివర్శిటీల పరిధిలో 2,601 కాలేజీలు, 19.29 లక్షల విద్యార్థులు, 4,330 అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయుల భారాన్ని తగ్గించడం, కో కరిక్యులర్ కార్యకలాపాలను ప్రోత్స హించడం, ప్రదర్శనలు, విహారయాత్రలను ప్లాన్ చేయడం జరిగిందని వివరించారు. పాఠ్యప్రణాళిక, డిజిటల్ అవస్థాపన, ఈ-కంటెంట్‌లను సాంకేతికత ఏకీకరణతో మూల్యాంకనం చేశామని, 2025-26 నాటికి సంభావిత అభ్యా సం అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 61,343 ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 79,75,284 మంది విద్యార్థులు, 3,39,827 మంది సిబ్బంది ఉన్నట్లు చెప్పారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(ఎస్ఏఎల్‌టీ) ప్రాజెక్టు అమలు చేయనున్నట్లు చెప్పారు. పాఠశాల విద్యలో భాగంగా విద్యార్థుల్లో సామర్థ్యాలు, బలహీనతలు, అవకాశాలు, థ్రెట్స్(ఎస్‌డబ్ల్యూఏటీ) విశ్లేషించి ఫలితాల సాధనకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు.

## ఏపీ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్

21వ శతాబ్దానికి విద్యార్థులను సాంకేతిక, నాయకత్వం, రియల్ లైఫ్ స్కిల్స్‌తో సన్నద్ధం చేసేలా చర్యలు తీసుకు న్నాం.. 2030 నాటికి రాష్ట్రంలో నాణ్యమైన విద్యావ్యవస్థ నిర్మాణమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు చెప్పారు. ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు పాఠశాలల్లో చేరిక, నాణ్యమైన సిలబస్, అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహకర కార్యక్రమాల నిర్వహణ, ఉపాధ్యాయుల్లో ప్రొఫెషనలిజం పెంచడం చేస్తున్నామని తెలిపారు. ఏపీ టెట్, డీఎస్సీ నిర్వహణ..వన్ క్లాస్ వన్ టీచర్ కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. డీఈవో ఆఫీసుల్లో కాగిత రహిత కార్యకలాపాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 45,094ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పండుగ వాతావర ణంలో మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశాలు నిర్వహించామని, ఈ కార్యక్రమం ప్రతి ఏడాది డిసెంబర్ 7న జరుగుతుందని వివరించారు. విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు.

## టెన్త్, ఇంటర్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి

2025 మార్చి 17 నుంచి 31వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. 6,715ప్రభుత్వ పాఠశాలల నుంచి 3,70,817 మంది పరీక్షలు రాయనున్నారని,ప్రిపరేషన్ కోసం వీక్లీ క్యాలెండర్‌ను అనుసరించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అలాగే 2025 మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయని వివరించారు. 1,463 ప్రభుత్వ జూనియర్ కాలేజీల నుంచి 1,89,307 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, కలెక్టర్లు వారానికి ఒక జూనియర్ కళాశాలను సందర్శిం చాలని సూచించారు.

# పెట్టుబడుల వేటలో వేగం ముఖ్యం

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మన లక్ష్యం
- ఇతర రాష్ట్రాలను వెనక్కినెట్టి మనం ముందుండాలి
- కాలయాపన తగదు, రోజుల్లోనే తేల్చేయాలి
- కలెక్టర్ల సదస్సులో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి ముందుకు దూసుకెళ్లాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. సచివాలయంలో కలెక్టర్ల సదస్సు రెండోరోజు గురువారం మంత్రి లోకేష్ మాట్లాడుతూ పోటీ పడుతూ పనిచేస్తేనే రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతాయన్నారు. పెట్టబడులను ఆకర్షించడానికి దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయన్నారు. ఈ పోటీలో ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి మనం ముందుండేలా అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. భారీ పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చేందుకు ప్రతిపాదనలు వస్తే వాటిని సచివాలయం స్థాయి నుంచి మేం పర్యవేక్షిస్తుంటాం. కానీ జిల్లాల్లో ఎంఎస్ఎంఈ రంగంలో చిన్న, చిన్న పెట్టుబడులు పెట్టడానికి ఎంతో మంది ముందుకు వస్తున్నారు. వారికి అనుమతులు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం జరగరాదు. 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎంఎస్ఎంఈ రంగంలో 80 శాతం ఉద్యోగాలు కల్పించవచ్చు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాలకు వచ్చే పెట్టుబడుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వేగంగా అనుమతులు వచ్చేలా చూడాలి. నెలలు, సంవత్సరాలు అంటూ కాలయాపన జరగకూడదు. రోజుల్లోనే పనులు జరిగిపోవాలి. మనం ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించినా, ఇతర రాష్ట్రాలకు పెట్టుబడులు తరలిపోతాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి లోకేష్ సూచించారు.

## శ్రీకాకుళంలో నివసించే

# సిక్కు కుటుంబానికి లోకేష్ అండ

- పూర్వీకుల ఆస్తిని వైసీపీ హయాంలో కబ్జా చేశారని, న్యాయం చేయాలని ఎక్స్ ద్వారా విజ్ఞప్తి
- తక్షణమే స్పందించి భూసమస్యను పరిష్కరించాలని మంత్రి ఆదేశం
- ఏపీ అందరిదీ.. కుల, మత వివక్షకు ఇక్కడ తావులేదని ఉద్ఘాటన



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎవరైనా నిర్భయంగా జీవించవచ్చని, ఇక్కడ కుల,మత వివక్షకు తావులేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. శ్రీకాకుళంలో తమ పూర్వీకుల భూమిని వైసీపీ హయాంలో కొందరు అన్యాయంగా ఆక్రమించారని, విచారించి న్యాయం చేయాలంటూ ఎక్స్ ద్వారా సిక్కు కుటుంబానికి చెందిన హర్దీప్ సింగ్ చేసిన విజ్ఞప్తికి మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించారు.

1950లో మా తండ్రి సర్దార్ చరణ్ సింగ్ శ్రీకాకుళం వలసవచ్చారు. ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నాం. శ్రీకాకుళంలోని ఏకైక సిక్కు కుటుంబం మాది. సిక్కు కమ్యూనిటీ అభివృద్ధి కోసం కంచిలిలోని జేఎమ్‌జే క్వానెంట్ స్కూల్‌కు 3.50 ఎకరాలు దానం చేశాం. అయితే కంచిలి, బిరుస్వాడ, లక్ష్మీపురంలోని మా పూర్వీకులకు చెందిన భూములను వైసీపీ అండతో కొందరు వ్యక్తులు కబ్జా చేశారు. నకిలీ పత్రాలతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మా వద్ద భూములకు సంబంధించిన అన్ని ఆధారాలు, వాస్తవ దస్తావేజులు ఉన్నాయి. కంచిలిలోని భూమి విలువ ప్రస్తుతం రూ.12కోట్లు.ఆక్రమణలకు గురైన మా భూములను కాపాడాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదు. మైనార్టీలమైన తమకు అండగా నిలిచి, తమ భూసమస్యను పరిష్కరించాలని ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్‌కు హర్దీప్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

హర్దీప్ సింగ్ విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్..చర్యలు తీసుకుని సమస్యను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏపీ అందరిదీ.. కుల, మత వివక్షకు భయపడకుండా అర్హులైన ప్రతిఒక్కరు ఇక్కడ జీవించవచ్చన్నారు.మీఆస్తిని మీరు అనుభవించడానికి.. సురక్షితమైన, చట్టబద్ధమైన వాతావరణంలో జీవితం గడపడానికి మీకు హక్కు ఉందని లోకేష్ తెలిపారు. మంత్రి స్పందన పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

# నిన్ను చూసి దేశం గర్విస్తోంది

### గుకేష్‌కు మంత్రి లోకేష్ అభినందనలు



అమరావతి (చైతన్యరథం): ప్రపంచ చెస్ ఛాంపియన్ విజేత దొమ్మరాజు గుకేష్‌కు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు.కేవలం 18ఏళ్లకే అత్యంత పిన్న వయస్కుడైన ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడని ప్రశంసించారు.సింగపూర్‌లో జరిగిన ప్రపంచ చెస్‌చాంపియన్ షిప్ పోటీల్లో ప్రస్తుత ఛాంపియన్, చైనాకు చెందిన డింగ్ లిరెన్‌ను ఓడించి, విశ్వనాథన్ ఆనంద్ తరువాత ప్రపంచ టైటిల్‌ను గెలుచుకున్న రెండవ భారతీయుడుగా చరిత్ర సృష్టించాడు. గుకేష్‌ను చూసి దేశంగర్విస్తోంది. గుకేష్ మరెన్నో అద్భుత విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

**మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అభినందనలు**

ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్‌కు క్రీడాశాఖ మంత్రి మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలిపారు. అత్యంత పిన్న వయసులోనే వరల్డ్ చాంపియన్ షిప్ టైటిల్ గెలుచుకుని భారతదేశం గర్వపడేలా చేశాడని కొనియాడారు.

**మరెన్నో విజయాలు సాధించాలి: శాప్ చైర్మన్ రవినాయుడు**

ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ విజేత దొమ్మరాజు గుకేష్‌కు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు అభినందనలు తెలిపారు. గుకేష్ విజయం చరిత్రాత్మకం అని కొనియాడారు. 18 ఏళ్ల వయసులోనే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించి గుకేష్ చరిత్ర సృష్టించాడన్నారు.గుకేష్‌నుచూసి దేశంగర్విస్తోంది,అతడు మరెన్నో అద్భుత విజయాలు సాధించాలని రవినాయుడు ఆకాంక్షించారు.

## ఆరు నెలల పాలనలో

# అనేక అడుగులు వేశాం

### ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం

### సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్ అనే నినాదంతో ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు తన ఎక్స్ వేదికగా గురువారం ఓ ట్వీట్ చేశారు. 'రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో ఆరు నెలలు గడిచింది. నిర్బంధంలో, సంక్షోభంలో, అభద్రతలో గడిపిన ఐదేళ్ల కాలాన్ని ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు నేను, నా మంత్రివర్గ సహచరులు కృషి చేస్తున్నాం. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం. 'రాష్ట్రమే ఫస్ట్... ప్రజలే ఫైనల్' అనే నినాదంతో ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నాం. చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి... ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో... స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ 1గా నిలబెడతాం' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రమే ఫస్ట్...

# ప్రజలే ఫైనల్

- ఇదే కూటమి ప్రభుత్వ విధానం
- పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం
- ఐదేళ్లుగా విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రగతి పథంలో సాగుతున్నాం
- ఆరు నెలల పాలనపై ఎక్స్‌లో మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): ప్రచారానికి దూరంగా ప్రజా ప్రయోజనాలే పరమార్థంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించి.. ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూనే, రాష్ట్రానికి భారీస్థాయిలో పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా.. ఎంత వీలైతే అంతత్వరగా అమలు చేసేందుకు కృషిచేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయిన సందర్భంగా గురువారం ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ స్పందించారు. ఈ ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వ పాలన, సాధించిన లక్ష్యాలు, వైసీపీ పాలనలో అధోగతిపాలయిన రాష్ట్రాన్ని ఏ విధంగా పునర్నిర్మిస్తున్నారో వివరించారు.

రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచీ రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు.. మా బొమ్మలు కనిపించవు.. పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. 'రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్' అనే నినాదం.. కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తామని మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

చైతన్యరథం

వికసిత్ భారత్ లక్ష్యసాధనలో

# కీలక ముందడుగు

- జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం చారిత్రక ఘట్టం
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హర్షం



అమరావతి (చైతన్యరథం): జమిలి ఎన్నికల బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడం వికసిత్ భారత్ లక్ష్యసాధనలో కీలక ముందడుగుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. ఇదొక చారిత్రక బిల్లు అని, ఇది చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఒక దేశం-ఒకే ఎన్నికలు బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. విదేశీ పరిపాలన నుంచి మన దేశం స్వాతంత్ర్యం పొందిన వందేళ్ల సందర్భాన్ని ఘనంగా జరుపుకునేందుకు నిర్ణయించిన తరుణంలో వచ్చిన ఈ ప్రకటన భారత అభివృద్ధి ఆకాంక్షను ఘనంగా చాటుతోందన్నారు. బిల్లు రూపకల్పనకు స్ఫూర్తిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీని సత్యకుమార్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తారు. అభివృద్ధికి నిలువెత్తు రూపంగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు ఈ చారిత్రాత్మక బిల్లు నిదర్శమని వివరించారు. భారతదేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే భారీ సంస్కరణల గురించి ఆలోచించే ప్రధాని మోదీ ధైర్యం ఈ బిల్లులో స్పష్టంగా కనబడుతోందని సత్యకుమార్ అన్నారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా ఎన్నికలు జరుగుతుండడం వల్ల భారీ వ్యయంతో పాటు, అభివృద్ధి పథకాలపైనా ప్రతికూల ప్రభావం పడుతోందని వివరించారు. ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించడం వల్ల దేశ నిర్మాణం కోసం ప్రజల ఉత్పాదక శక్తి పెరుగుతుందని వెల్లడిస్తూ మంత్రి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. జై హో మోదీ- జై హో ఇండియా అని ట్వీట్‌లో నినదించిన సత్యకుమార్ యాదవ్, మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ డెవలప్డ్ ఇండియా' అని వివరించారు. ఒక దేశం-ఒకే ఎన్నికలు.. బిల్లుకు కేంద్ర మంత్రివర్గం గురువారం ఆమోదముద్ర వేసిందని, ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లు ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేశ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందన



అమరావతి(చైతన్యరథం): అతి పిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ సాధించిన తెలుగు తేజం, భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించడం దేశానికే గర్వకారణం. ఈ అద్భుతమైన విజయాన్ని దేశం మొత్తం వేడుక చేసుకుంటోంది. ఒక తెలుగు యువకుడు ఈ రికార్డ్ సాధించడం అందరికీ ఆదర్శం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ట్వీట్ చేశారు.

## 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు

- నూతన పర్యాటక పాలసీ, పీపీపీ విధానంపై చర్చిస్తాం
- పెట్టుబడిదారుల ఆసక్తులకు అనుగుణంగా ముందుకు
- సదస్సుకు ప్రత్యేక ఆహ్వానితులుగా కలెక్టర్లు
- పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



అమరావతి (చైతన్యరథం): శాసనసభ్యులు, పెట్టుబడిదారుల కోరిక మేరకు ఈ నెల 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సచివాలయంలో కలెక్టర్ల సదస్సు రెండోరోజు మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి కోసం విజయవాడలోని హెటల్ వివంతలో ఈ నెల 17న పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. నూతన పర్యాటక పాలసీ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పీపీపీ) విధానంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశాలను ఈ సదస్సులో కూలంకషంగా చర్చిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారుల ఆసక్తులను తెలుసుకుని భవిష్యత్‌లో ఆ దిశగా ముందుకు వెళతామని మంత్రి తెలిపారు.

అడిగిన వెంటనే పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి సాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యాటక అభివృద్ధి కోసం పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు తీసుకొచ్చారని వివరించారు. ఆయా ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అంశాలను ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.

పెట్టుబడిదారులు ఏ ప్రాంతాల్లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారో తెలుసుకునేందుకు విజయవాడలో నిర్వహించే సదస్సు ఉపయోగపడుతుందని భావిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ల సలహాలు, సూచనలు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడతాయని తాము భావిస్తున్నామన్నారు. సదస్సులో కేంద్ర ప్రభుత్వ సహకారం, పీపీపీ విధానం, అవసరమైతే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్‌నర్ షిప్ (పీ4 విధానం), తదితర అంశాలను క్రోడీకరించి రూట్ మ్యాప్, సమగ్ర నివేదిక తయారు చేసుకొని భవిష్యత్‌లో ఆ దిశగా ముందుకు వెళతామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# అమృత్ 1, 2 కింద 7,83,443 ఇళ్ల నిర్మాణం

- పీపీపీ కింద 17 కార్పొరేషన్లలో 92 ప్రాజెక్టులు
- మహిళలకు అమృత్ మిత్ర కింద 85 ప్రాజెక్టులు
- 172 నియోజకవర్గాల్లో ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్స్
- ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ద్వారా తాగునీరు
- పురపాలక, పట్టణ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అమృత్ 1, 2 కింద 7,83,443 ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పుర పాలక, పట్టణశాఖ కార్యదర్శి కె.కన్నబాబు తెలిపారు. రెండో రోజు గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సమావేశం లో కె.కన్నబాబు పురపాలక శాఖ పురోగతి, చేపట్టిన కార్యక్రమాలు, అర్బన్, గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో జనాభా విస్తీర్ణం, ప్రాంతీయ విస్తీర్ణం తదితర అంశాల ను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 7,83,443 ఇళ్లను వివిధ పథకాల కింద ప్రతిపాదించినట్లు చెప్పారు. వీటిలో 1,03,478 ఇళ్లు (13.2 శాతం) ఏడాది కాలంలో అమృత్ 1.0 కింద, 6,79,965 (86.8 శాతం) ఇళ్లు రెండేళ్లలో అమృత్ 2.0 కింద నిర్మించనున్నట్లు చెప్పారు. ఇందు కోసం మౌలిక సదుపాయాల పెంపుతో పాటు 100శాతం కార్యక్రమం అమలు చేసేందుకు రూ.5,034 కోట్ల నిధులు అవసరవుతాయని అంచనా వేశామని వివరించారు. ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ద్వారా ప్రజలకు తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకువెళుతున్నట్లు వివరించారు. సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా సంపద సృష్టికి చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. పీపీపీ మోడ్‌లో డబ్ల్యూటీఈ /సీబీజీ ప్లాంట్లు, పీఎస్‌యూల ద్వారా యూఎల్‌బీ లలో సీబీజీ ప్లాంట్లు, అన్ని మున్సిపాలిటీల్లో 100శాతం వ్యర్థాల శుద్ధి, కాలువలు శుభ్రం చేయడం, సీజనల్ వ్యాధులను నివారించడానికి ఎస్‌వోపీ విధానం, నీరు/వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులకు 100 శాతం నివారణకు చర్యలు, వ్యాధి వ్యాప్తిని నివారించడానికి క్రమం తప్పకుండా నీటి పరీక్షలు, దోమలు ప్రబలకుండా డ్రోన్ల ద్వారా లార్విసైడ్ చల్లడం, రోడ్ల నిర్వహణ, రహదారి నిర్వహణ కోసం యాన్యుటీ మోడల్ అమలు తదితర చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కార్పొరేషన్లలో 642 కిలోమీటర్ల రోడ్లను గుర్తించామని వీఎంసీ (విజయవాడ), జీవీఎంసీ (విశాఖపట్నం)లలో పైలెట్ ప్రాజెక్టులు ప్రారంభించినట్లు వివరించారు.

### అన్న క్యాంటీన్లకు రూ.8.20 కోట్ల విరాళాలు

అన్న క్యాంటీన్ల నిర్వహణలో ప్రజలను భాగస్వాములను చేసే ప్రక్రియలో భాగంగా విరాళాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు మం జూరు కాగా కొత్తగా 63 క్యాంటీన్లకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. వాటి అంచనా వ్యయం రూ.37.21 కోట్లుగా వివరించారు. గత ఆగస్టు 12న అన్న క్యాంటీన్ ఛారిట బుల్ ట్రస్ట్(ఏసీసీటీ) రిజిస్ట్రేషన్ నెం.68/2024తో నమోదు చేసినట్లు చెప్పారు. విరాళా లు అందజేసే వారికి ఐటీ చట్టం, సీఎస్ఆర్ కార్పొరేట్ సామాజిక బాధ్యత 12ఏ, 80జీ కింద పన్ను మినహాయింపు ఉంటుందని, ఇప్పటివరకు అన్న క్యాంటీన్ల కోసం రూ. 8.20 కోట్ల విరాళాలు అందాయని తెలిపారు. బ్యాంకు లింకేజీని విస్తరించడం, స్వయం ఉపాధి సంఘాలు/ఇతర సీబీవోలకు రివాల్వింగ్ ఫండ్ సపోర్టులో భాగంగా ఎంఎస్ ఎంఈల ప్రమోషన్ చేపట్టనున్నట్లు చెప్పారు.

### అమృత్ మిత్ర కింద మహిళలకు 85 ప్రాజెక్టులు

పీఎంఎఫ్ఎంఈ కింద 1200 ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీవనోపాధిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అమృత్ మిత్ర కింద ఎస్‌హెచ్‌జీ మహిళలకు 85 ప్రాజెక్టులు అందించినట్లు చెప్పారు. గత ఆగస్టు 6న జరిగిన కలెక్టర్ల సమావేశం నుంచి ఇప్పటివరకు 61,427 పీఎం స్వనిధి రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. పీపీపీ ప్రాజెక్టులను చేపట్టేందుకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశా మని, ఏపీయూఐఏఎంఎల్ మార్గదర్శకత్వంతో 17 మున్సిపల్ కార్పొరేషన్లలో 92 ప్రాజె క్టులు గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నీటి సరఫరా కింద కవరేజీ ఆఫ్ ఎఫ్‌హె చ్‌టీసీ (64.23%), సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద గార్బేజ్ కలెక్షన్ (86.5%), వేస్ట్ ప్రాసెసింగ్ (49%), లెగసీ వేస్ట్ (54%), లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద (28.38%), స్టార్మ్ వాటర్ బేసిన్ కింద (42.69%), రోడ్స్ (80.1%), స్ట్రీట్ లైటింగ్ (93.1%), మెప్మా కింద ఎంఎస్ఎంఈ (35.3%) కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 2025 ఆగస్టు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా శునకాలకు స్టెరిలైజేషన్(సంతాన నిరోధ శస్త్ర చికిత్స) వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

### 172 నియోజకవర్గాల్లో ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్స్

23,379 రోడ్ల మరమ్మతు పనులు చేపట్టగా 12,563 పనులు పూర్తయ్యాయి. మరమ్మతులు పూర్తయినది 53.5 శాతం కాగా 10,816 పనులు పురోగతిలో ఉన్నాయి. ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్స్ కింద 172 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక లేఅవుట్‌ను అభి వృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సీఆర్డీఏ ఆర్ 5 జోన్ కింద మొత్తం 50,793 మంది లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు.

# మహిళ కుటుంబానికి లైంగికంగా వేధింపులు

- ఫొటోలు, వీడియోలు తీసి బెదిరింపులు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితురాలి ఫిర్యాదు
- భూ కబ్జాల సమస్యలపైనా క్యూ కట్టిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన మండలి చీఫ్ విప్ అనురాధ, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జా బాబూరావు





మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల పాలనలో వైసీపీ మూకలు చేసిన అరాచకాలు, అక్రమాలు, భూకబ్జాలు నేటికీ ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. టీడీపీ కేంద్ర కార్యా లయంలో ప్రజావినతుల కార్యక్రమానికి బాధితులు క్యూకడుతున్నారు. వివిధ సమస్య లపైనా అర్జీలు అందజేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గురువారం ఎమ్మెల్సీ, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమి టెడ్ చైర్మన్ వజ్జా బాబూరావు వినతులను స్వీకరించారు. అధికారులతో మాట్లాడి వెంటనే అర్జీలను పరిష్కరించేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.

### లైంగిక వేధింపులపై వివాహిత ఫిర్యాదు

– సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీలక్ష్మి అనే మహిళ తన సమస్యను వివరిస్తూ కుళాయప్ప అనే వ్యక్తి ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో తనపై లైంగికదాడి చేసి ఫొటోలు, వీడియోలు తీసి బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. ఎవరికైనా చెబితే చంపేస్తా నని తనలో పాటు తన కూతుర్లను లైంగికంగా వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

– నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం నల్లమేకలపల్లికి చెందిన పి.హరిబాబు చౌదరి సమస్యను విన్నవించుకుంటూ శ్రీకుమార్ అనే వ్యక్తి ఉమ్మడి అనంతపురం డిష్ టీవి డీలర్‌షిప్ కాంట్రాక్ట్ ఇస్తానని రూ.7.5 లక్షలు తీసుకుని కాంట్రాక్ట్ ఇవ్వకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు. అతనిపై తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

### భూ కబ్జాపై చర్యలు తీసుకోవాలని వినతి

– జమ్మలమడుగు మండలం మోరంపూడి గ్రామంలో కొనుగోలు చేసిన 12 సెంట్ల భూమిని జంపన చిన్న మద్దిలేటి అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో ఎక్కించుకుని తన భూమిని కబ్జా చేశారని కడప జిల్లా మైలవరం మండలం నార్జంపల్లె గ్రామానికి చెందిన అంబాపురం సుబ్బరాయుడు ఫిర్యాదు చేశారు.

– గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన సౌగంధి అనే మహిళ సమస్యను వివరిస్తూ కాకర్లమూడి దుర్గరావు అనే వ్యక్తి కాలనీలోని వారిని బెదిరిస్తూ ఇబ్బందికి గురిచేస్తున్నాడు.

ప్రశ్నించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతానని భయపెడుతున్నాడు. అతనిపై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

– తన తండ్రి వారసత్వంగా ఇచ్చిన ఆస్తిని నీలి రామకృష్ణయ్య, నీలి శ్రీనివాసులు తప్పుడు పత్రాలు సృష్టించి తన భూమిని కబ్జా చేశారని కడప జిల్లా జమ్మలమడుగు టౌన్‌కు చెందిన నీలి చిన్న వెంకటరమణ ఫిర్యాదు చేసింది. తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రశ్నించినందుకు దాడి చేస్తామని బెదిరిస్తున్నారని..తనకు న్యాయంగా రావాల్సిన భూమిని ఇప్పించి రక్షణ కల్పించాలని కోరారు.

---

## రైతుల చేతిలో జగన్‌రెడ్డి బృందానికి

# చెప్పులతో సన్మానం తప్పదు

- నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం సిగ్గుచేటు
- వ్యవసాయాన్ని దివాలా తీయించి వారిని నాశనం చేశారు
- వేలాది మంది రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారు
- రైతు గెలవాలి, వ్యవసాయం నిలవాలన్నదే బాబు సంకల్పం
- బడ్జెట్‌లో రూ.43,400 కోట్లు కేటాయించి న్యాయం చేశారు
- విజన్ 2047 డాక్యుమెంట్‌లో ఆ రంగానికి పెద్దపీట
- రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): రైతు గెలవాలి, వ్యవ సాయం నిలవాలనేది చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్, తెలుగురైతు అధ్య క్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ అంబటి రాంబాబు నేతృతంలో వైసీపీ బృందం నిరసన కార్యక్రమం చేపట్టనుండడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి అండ్ కో వ్యవ సాయ రంగాన్ని దివాలా తీయించి రైతాంగాన్ని అష్ట కష్టాలు పెట్టి అరాచక పాలన సాగించారని మండి పడ్డారు. వ్యవసాయం, రైతుల పట్ల వారి ఆలోచన సరికాదని, రైతులు ఆనందంగా ఉండడం చూసి వారు కడుపు మంటతో కళ్లల్లో నిప్పులు పోసుకుం టున్నారని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లు విత్తనం నుంచి విక్రయం వరకు రైతుల ను అడుగడుగునా దగా చేసి పూర్తిగా అన్యాయం చేసిన వారు నేడు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తామని చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. నిజమైన రైతులెవరూ వైసీపీ నాయకులు పిలవగానే నిరసన కార్యక్రమానికి వెళ్లరు..రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమం పేరుతో రైతాంగానికి జరుగుతున్న మేలును ఆపడానికి ప్రయత్నం చేస్తున్నారు.. రైతు లు వైసీపీ నాయకుల మెడలో పాదరక్షల దండలు వేయడం ఖాయమని స్పష్టం చేశారు. రైతుల వద్దకు వెళితే ఇదే సన్మానం జరుగుతుంది.ఐదేళ్లలో రైతులు కోల్పోయిన వాటిని కూటమి ప్రభుత్వం ఇస్తోంది.. దెబ్బతిన్న వ్యవసాయ రంగాన్ని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందని వివరించారు.

### విజన్ డ్యాకుమెంట్‌లో వ్యవసాయానికి పెద్దపీట

రైతును రాజుగా చూడాలనేదే చంద్రబాబు ఆలో చన. విజన్ 2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయ రైతాంగానికి పెద్దపీట వేయనున్నారు. రైతాంగం నష్టపోయిన వాటిని పూడ్చే పనిలో నేటి కూటమి ప్రభుత్వం ఉంది. దీన్ని చూడలేక వైసీపీ నాయకులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏరోజైనా సూక్ష్మపోషకాలపై సమీ క్షించారా? నేడు రైతులు కార్యాలయాల చుట్టూ తిరి గి వారు ఈ ఐదేళ్లతో నష్టపోయిన విషయాలను తెలుపుకుంటున్నారు. వైసీపీ హయాంలో భూసార పరీక్షలు లేవు, భూమికి సూక్ష్మ ధాతువులు అందిం చే పరిస్థితులు లేవు. రైతుల భూములు గుల్లబారి పోయాయి,తమ భూములు సారం కోల్పోయాయని రైతులు వాపోతున్నారు.వారిని ఆదుకోవాలని కూట మి ప్రభుత్వంతో రైతులు మొరపెట్టుకుంటున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్,ఎనర్జీశాఖలు వ్యవసాయ రంగా నికి తోడై రైతాంగాన్ని ఉన్నత స్థానంలో నిలిపేందు కు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ ఆరునెలల్లో వ్యవసాయ రంగానికి తోడ్పాటునందించి కూటమి ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధినిచాటుకుంది. చిను కుపడితే చాలు చిత్తడే చిత్తడి.. ఇది వైసీపీ పాలన లోని పరిస్థితి.వ్యవసాయం,రైతులపై కూటమి ప్రభు త్వానికి చిత్తశుద్ధికి ఉంది. ఎక్కడైనా ధాన్యం సేకర ణకు ఇబ్బందులుంటే తమ దృష్టికి తెస్తే ధాన్యం ఎత్తిస్తానని చంద్రబాబు స్వయంగా తెలపడం ఆయన దార్శనికతకు నిదర్శనమని తెలిపారు.

### రైతుల చేతిలో శృంగభంగం తప్పదు

వైసీపీ నాయకులు రైతులు ఆనందంగా ఉంటే చూస్తూ ఓర్చుకోలేకపోతున్నారు. వైసీపీ హయాంలో సాలీన వెయ్యిమందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.వైసీపీహయాంలో సేకరించినధాన్యమెం తో తెలపాలి.రైతులకు ఎంతమేర సహాయం చేశారో లెక్కలు తెలపాలి.వైసీపీ ప్రభుత్వం ఒక్క పంట కాలు వలో కూడా పూడిక తీయలేదు.ఈ కారణంగా బుడ మేరు పొంగి విజయవాడలో అపారనష్టం వాటిల్లిం ది. నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేశారు. వర్షం వస్తే వరదలుగా మారే పరిస్థితులు కల్పించారు. అందుకే రైతులు వైసీపీ ప్రభుత్వాన్ని దుర్మార్గ ప్రభు త్వం అంటున్నారు. వైసీపీ నాయకులు కల్లబొల్లి నంగనాచి మాటలు మాట్లాడుతున్నారు.చంద్రబాబు పై బురద జల్లాలని చూస్తే సూర్యుడిపై ఉమ్మాల నుకునేవాడి మీదనే ఉమ్మి పడినట్లవుతుందని హిత వుపలికారు.నిరసన తెలియజేయాలని చూస్తే జగన్ కు, ఆపార్టీకి చెందిన అరాచక బృందానికి అవ మానం కలుగుతుందే తప్పవారు అనుకున్నది సాధించలేరని స్పష్టం చేశారు. జగన్, ఆయన పార్టీ అరాచక బృందానికి మరోసారి అవమానం తప్ప దు..మరోసారి శృంగభంగమే కలుగుతుందని హిత వుపలికారు.కూటమి ప్రభుత్వం రూ.43,400కోట్లు బడ్జెట్‌లో కేటాయించి రైతులకు న్యాయం చేసింది. గత వైసీపీ ప్రభుత్వం లోప భూయిష్ట విధానాలతో వ్యవసాయరంగాన్ని దెబ్బతీస్తే...కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని, హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీ ని,పశుగణాభివృద్ధిని, కోళ్ల ఫారాలను, వ్యవసాయా న్ని, వ్యవసాయ అనుబంధరంగాలను ముందుకు తీసుకెళుతుందని తెలిపారు.

---

# 'నివా'పై అప్రమత్తం!

**అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**

**నదిలో పసుపు, కుంకుమ జల్లి పూజలు**

చిత్తూరు (చైతన్య రథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. నీవా నదిలో నీటి ప్రవాహ పరిస్థితిని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరిశీలించారు.గురువారం సాయంత్రం ఎమ్మెల్యే.. నగరపాలక అధికారులతో కలిసి తేనబండ, లిల్లీ బ్రిడ్జి ప్రాం తాల్లో పర్యటించారు. నదిలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ప్రవాహ పరిస్థితిని అంచనా వేసుకుంటూ స్థానిక ప్రజలను అప్ర మత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా స్థానికులతో ఎమ్మెల్యే జగన్ మాట్లాడారు. నీవా నది లో పసుపు, కుంకుమ, పూలు చల్లి పూజలు నిర్వహించారు.

### చిత్తూరు అభివృద్ధే లక్ష్యం

ఇదిలావుంటే, చిత్తూరు నగరాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తు న్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెర వేరుస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. నీటి సమస్య పరిష్కరించడం, మెరుగైన పారిశుద్ధ్య సేవలను అందించడంలో భాగంగా నగరంలో ఆరు ప్రాంతాల్లో వేసిన రూ.29.21 లక్షల విలువైన బోర్లను, రూ.1.20 కోట్ల విలువైన పెద్ద స్వీపింగ్ యంత్రాలు కలిగిన వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ... నగరంలో మెరుగైన నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా.. 20కి పైగా బోర్లవేసి మోటార్లు ఏర్పాటు చేశా మన్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రజలనుంచి వచ్చిన వినతుల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గడిచిన ఐదేళ్లతో పోలిస్తే..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నగర ప్రజలకు మరింత మెరుగైన పారిశుద్ధ్య సేవలను అందించడంలో భాగంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెండు పెద్ద స్వీపింగ్ యంత్రాలు తెప్పించామన్నారు. వీటి ద్వారా మెయిన్ రోడ్లను సులభంగా..వేగంగా.. శుభ్రం చేయవచ్చని వివరించారు. చిన్నపాటి వీధుల్లో చెత్త సేకరణ కోసం మూడు ఈ-ఆటోలను ప్రారంభించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం మరిన్ని వాహనాలను తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జగన్ వివరించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# రాజమహేంద్రవరం-ఢిల్లీ

## నేరుగా విమాన సర్వీసు ప్రారంభం





మధురపూడి: రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి గురువారం ఢిల్లీకి నేరుగా విమాన సర్వీస్ ప్రారంభమైంది. అంతకు ముందు ఢిల్లీ నుంచి రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయానికి మొదటి ఇండిగో డైరెక్ట్ విమానం చేరుకుంది. తొలి విమాన సర్వీసులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఢిల్లీ నుంచి నేరుగా రాజమహేంద్రవరం వచ్చారు. రన్ వేపై ల్యాండ్ అయిన ఇండిగో ఎయిర్ బస్ విమానానికి సిబ్బంది వాటర్ సెల్యూట్‌తో స్వాగతం పలికారు. ఇటీవలే రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి ముంబయికి నేరుగా విమాన సర్వీసు ప్రారంభించిన విషయం తెలిసిందే.

దేశంలోని ప్రధాన నగరాలతో రాజమహేంద్రవరం అనుసంధానమైందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ సర్వీసును ప్రారంభించడం ద్వారా దేశ రాజధానిని మన గోదావరి ప్రాంతానికి అనుసంధానం చేసాము, ఇండిగో ఎయిర్ లైన్స్ ఎయిర్ బస్ ఏ-320 ఇకపై జాతీయ రాజధాని, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని మధ్య ప్రయాణికులకు సేవలు అందిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబుల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఈ కొత్త విమానం ఆంధ్రప్రదేశ్‌కి మెరుగైన కనెక్టివిటీ, ఆర్థిక అవకాశాలు పెంపొందించడానికి దోహదపడుతుంది. ఇక్కడి నుంచి భవిష్యత్తులో మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభిస్తామని చెప్పారు.

రాజమహేంద్రవరానికి ఇది మరచిపోలేని రోజు అని ఎంపీ పురందేశ్వరి అన్నారు. జిల్లావాసులకు వివిధ ప్రాంతాలతో అనుసంధానం పెరగడం ఆనందదాయకమని చెప్పారు. భవిష్యత్తులో తిరుపతి, షిర్డీ, అయోధ్య తదితర ప్రాంతాలకు విమాన సర్వీసులు తీసుకువస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. కలసికట్టుగా పనిచేసి రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకెళు న్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎం వెంకట్రాజుతో పాటు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

- నిధుల మంజూరుకు ఏడీబీ అంగీకారం



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణానికి మరో కీలక ముందడుగు పడింది. రుణసాయం ఒప్పందానికి ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు (ఏడీబీ) ఆమోద ముద్రవేసింది. మనీలాలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆమోదం తెలిపింది. రాజధాని నిర్మాణం కోసం ఏడీబీ నుంచి రూ.8 వేల కోట్ల రుణం అందనుంది. ఇటీవల ఢిల్లీలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు, కేంద్ర ఆర్థికశాఖ, సీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీ) అధికారుల మధ్య కీలక చర్చలు జరిగాయి. సుదీర్ఘ కసరత్తు అనంతరం అమరావతి నిర్మాణానికి రుణసాయం ఒప్పందానికి తుది రూపుదిద్దారు.

వచ్చే నెల 19న ప్రపంచబ్యాంకు బోర్డు సమావేశం జరగనుంది. వాటిలో ఆ ఒప్పందంపై బ్యాంకు ప్రతినిధులు సంతకాలు చేయడంతో ప్రక్రియ పూర్తవుతుంది. ఈ నెలాఖరులోగా సుమారు 25 శాతం నిధులు విడుదలవుతాయి. ప్రపంచ బ్యాంక్, ఏడీబీ కలిసి అమరావతికి రూ. 15 వేల కోట్ల రుణం విడుదల చేయనున్నాయి.

నిధులు అందనున్న నేపథ్యంలో పనులకు సంబంధించి ఇప్పటికే కింది స్థాయిలో పూర్తి ప్రణాళిక సీఆర్‌డీఏ, రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేశాయి. వివిధ పనులకు టెండర్ల ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చింది.

# వైసీపీకి దెబ్బ మీద దెబ్బ

## - మాజీ మంత్రి అవంతి, మాజీ ఎమ్మెల్యే గ్రంధి రాజీనామా

విశాఖపట్నం: వైసీపీకి ఒకేరోజు దెబ్బ మీద దెబ్బ తగిలింది. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్‌తో పాటు, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైసీపీని వీడుతున్నట్లు అవంతి శ్రీనివాస్ ప్రకటించారు. రాజీనామా లేఖను వైసీపీ అధ్యక్షుడు జగన్, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగన్‌పై అవంతి పలు విమర్శలు చేశారు.

ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించాలి. ఐదేళ్లు పాలించాలని కూటమికి ప్రజలు తీర్పు ఇచ్చారు. కనీసం ఐదు నెలల కూడా సమయం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా. వైకాపాలో కార్యకర్తలు నలిగిపోయారు. పార్టీ అంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి. ఐదేళ్లు కార్యకర్తలందరూ ఇబ్బంది పడ్డారు. తాడేపల్లిలో కూర్చుని ఆయన (జగన్ ను ఉద్దేశించి) ఆదేశాలిస్తారు. కానీ క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బంది పడ్డారని అవంతి శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు.





ఇలా ఉంటే తాను కూడా వైసీపీని వీడుతున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రకటించారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ పదవులకు ఆయన గుడ్‌బై చెప్పారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జగన్‌కు పంపారు.

# జమిలి ఎన్నికలు ఎంతో మేలు

- లంక దినకర్



అమరావతి (చైతన్యరథం): దేశంలో అతిపెద్ద ఎన్నికల సంస్కరణగా 'ఒక దేశం - ఒకే ఎన్నిక' విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపటంపై రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ హర్షం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికల విధానంతో భారీగా వ్యయ నియంత్రణ జరిగి దేశ వనరులు ఆదా చేయవచ్చునన్నారు. తరచూ జరిగే ఎన్నికల కారణంగా ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డంకులు ఏర్పడకుండా నిరోధించవచ్చు. జమిలి ఎన్నికల ప్రతిపాదనను అభినందిస్తున్నాను. దీనిని అన్ని వర్గాలతో సుదీర్ఘమైన, విస్తృత సంప్రదింపుల అనంతరం అమలు చేస్తున్న అతి పెద్ద ఎన్నికల సంస్కరణగా దినకర్ అభివర్ణించారు.

## వైసీపీ ప్రభుత్వంలో గంజాయి బాట

# ఎన్డీఏ ప్రభుత్వంలో యువత ఉపాధి బాట

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి



అమరావతి (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి నిర్ణయాలకు రాష్ట్రం మొత్తం అతలాకుతలమై.. ఉపాధి మార్గాలు మూసుకుపోయి.. యువత తీవ్ర ఇబ్బందులు పాలవడమే కాకుండా గంజాయికి బానిసలై కొన్ని వేల మంది యువత భవిష్యత్తు అంధకారంలో కూరుకుపోయిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా.కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం గంజాయి దందాకు చిరునామాగా మారిపోయిందని, విశాఖను రాష్ట్రానికి రాజధాని చేస్తానన్న జగన్ రెడ్డి గంజాయికి రాజధాని చేశాడని ఒక ప్రకటనలో కొండారెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గంజాయి ఎక్కడ పట్టుబడ్డా దాని మూలాలు ఆంధ్ర - ఒడిశా సరిహద్దుల్లో ఉండటానికి ప్రధాన కారకుడు జగన్‌రెడ్డే. రాష్ట్రాన్ని జగన్ రెడ్డి ఎంత దిగజార్చాడో ప్రజలు గమనించి జగన్ రెడ్డిని 11 సీట్లకు పరిమితం చేశారు.అటువంటి చీకటి కోణాలను తరికొడుతూ.. రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రం కోసం అహర్నిశలు పనిచేస్తూ.. పలు ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల నుంచి పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్ర యువతలో భవిష్యత్‌పై ఆశలు చిగురింపచేస్తున్నారని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకులు, కార్యకర్తలు తమ నాయకుడు జగన్ రెడ్డిని బాటలోనే నడిచి అమాయక ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు చేసి.. రాష్ట్రాన్ని స్మగ్లింగ్‌కు అడ్డాగా, చిరునామాగా మార్చేశారు. వేల టన్నుల రేషన్ బియ్యం పలు దేశాలకు స్మగ్లింగ్ చేసిన వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం రావడంతో అడ్డంగా దొరికిపోయారు. ఎస్సీ, ఎస్టీలకు చెందాల్సిన సబ్‌ప్లాన్ నిధులను జగన్‌రెడ్డి తన నకిలీ రత్నాల కోసం దారి మళ్ళించాడు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదోవ పట్టించాడు. గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించే సంక్షేమ పథకాలు అన్నింటిని రద్దుచేసి గిరిజనుల బతుకులపై మట్టి కొట్టాడు. దీంతో గిరిజనులు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగుకు అలవాటు పడి పలు పోలీసు కేసుల్లో ఇరుక్కున్నారు. జగన్ రెడ్డి ఆకృత్యాలకు కొన్ని వందల మంది గిరిజనులు జైళ్లలో మగ్గిపోతూ జీవిస్తున్నారు. నేడు సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాకతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు వస్తున్నాయి. రాష్ట్రంలో అనేక కంపెనీల రాకతో ముఖ్యంగా గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. దీంతో గంజాయి బారి నుండి గిరిజన యువత తప్పించుకుని ఉపాధి బాట పట్టారు. రాష్ట్రంలో వారానికి ఒక కంపెనీ వచ్చి పెట్టుబడులు పెడుతుండటంతో యువత ఉపాధి బాట పట్టడంలో మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉంది. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్. దేశంలోనే ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్‌వన్‌గా ఉందంటే దానికి చంద్రబాబు బ్రాండ్ ఇమేజే కారణం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే కొత్త నినాదంతో పెట్టుబడుల వేటలో చంద్రబాబు నాయుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొండారెడ్డి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఒక వేగుచుక్కలా వెలిగిపోనుందని కితాబిచ్చారు.

# రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం



పార్వతీపురం (చైతన్యరథం): నియోజకవర్గంలో మంజూరైన బీటీ రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులను ఈనెలాఖరులోగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తెలిపారు. బుధవారం సీతానగరం బజారులో రహదారి మరమ్మతుల కోసం శంకు స్థాపనచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. సీతానగరంలో సువర్ణముఖి నదిపై వంతెన పనులు మార్చి 31లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో ప్రజాదర్బార్

పార్వతీపురంలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాలతోపాటు పార్వతీపురం పట్టణం నుంచి తాగునీరు, రహదారులు తదితర సమస్యలపై పలువురు వినతిపత్రాలను అందజేశారు. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# తీవ్ర అల్పపీడనం... రైతున్నల అప్రమత్తం



అనకాపల్లి (చైతన్యరథం): నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ప్రకటనతో ఇటు వరి రైతులు, అటు ప్రభుత్వ అధికారులు అప్రమత్తమయ్యారు. బుధవారం జిల్లాలో ఎక్కడా వర్షం పడకపోయినప్పటికీ ఆకాశం మేఘావృతమై మసుగ్గా వుంది. తీవ్ర అల్పపీడనం నెమ్మదిగా కదులుతుండడంతో తీరాన్ని చేరేవరకు లేదా మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం వుందని అంటున్నారు. అందువల్ల శుక్రవారం వరకు వరి కోతలు కోయవద్దని అధికారులు సూచిస్తున్నారు. కాగా వర్షాల హెచ్చరికల నేపథ్యంలో రైతులు వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. రెండు, మూడు రోజుల క్రితం కోసిన వరి పైరును కుప్పలు వేసుకుంటున్నారు.

అధికార యంత్రాంగం సన్నద్ధం

తీవ్రఅల్పపీడనం ప్రభావంతో అధిక వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధమైంది.. కలెక్టరేట్‌తో పాటు అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. మండలస్థాయి అధికారులు ఎవరూ సెలవు పెట్టవద్దని, మండల కేంద్రాల్లోనే ఉండి, ప్రజలకు అవసరం మేరకు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. సముద్రంలో చేపల వేటను తాత్కాలికంగా నిషేధిస్తున్నట్టు తెలిపారు. మత్స్యకారులు రానున్న రెండు రోజులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని కలెక్టర్ పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఫోన్ నంబర్లు 08924-226599, 222888 అందుబాటులో ఉంచారు. ఇక్కడ సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండి మండలాల్లో వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

## అల్పపీడనం ప్రభావంతో పాడేరులో పొగమంచు...

అల్పపీడన ప్రభావం ఉన్నప్పటికీ కనిష్ఠ ఉష్ణోగ్రతలు స్థిరంగా ఉండడంతో ఏజెన్సీలో చలి తీవ్రత కొనసాగుతున్నది. గురువారం ఉదయం తొమ్మిది గంటల వరకు పాడేరు, పరిసర ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా కమ్ముకుంది. దీంతో తొమ్మిదిన్నర గంటల తరువాత మాత్రమే ఏజెన్సీ వాసులు ఎండను ఆస్వాదించారు. పొగమంచు ప్రభావానికి ఎదురుగా ఉన్న వ్యక్తులు సైతం కనిపించని విధంగా ఉదయం వాతావరణం నెలకొంటున్నది. బుధవారం జి.మాడుగులలో 11.6 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా, జీకేవీధిలో 13.2. దుంబ్రిగుడ, చింతపల్లి, పెదబయలులో 13.8, హుకుంపేట, పాడేరులో 14.1, ముంచంగిపుట్టులో 14.6, అరకులోయలో 14.8, అనంతగిరిలో 15.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



# బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తాం

అమరావతి (చైతన్యరథం): జిల్లాలో తమ కుటుంబానికి ఉన్న భూముల్ని కబ్జాదారుల నుంచి కాపాడాలంటూ ఎక్స్ వేదికగా హర్జీవ్సంగ్ అనే వ్యక్తి చేసిన వినతిపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ తక్షణం స్పందించారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా జిల్లా అధికారుల్ని ఆదేశించారు. బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలో కుల, మత వివక్షకు తావులేదని, ప్రభుత్వం అన్నివర్గాల హక్కుల్ని కాపాడుతుందని హామీ ఇచ్చారు. "మాది శ్రీకాకుళంలో స్థిరపడిన ఏకైక సిక్కు కుటుంబం. 1950ల్లో నా తండ్రి సర్దార్ చరణ్సింగ్ ఇక్కడికి వచ్చారు. విద్యాభివృద్ధి కోసం కంచిలిలోని జేఎంజే కాన్వెంట్ పాఠశాలకు అప్పట్లోనే 3.5 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు. ప్రస్తుతం దాని మార్కెట్ విలువ రూ.12 కోట్ల వరకు ఉంది. మాకు కంచిలి, బిరుసువాద, లక్ష్మీపురంలో ఉన్న ఆస్తుల్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించాలని చూస్తున్నారు. మాకు స్పష్టమైన యాజమాన్య హక్కులు, పట్టాలు, మ్యూటేషన్ ఉన్నా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. ఈ విషయంలో మీరు జోక్యం చేసుకొని న్యాయం జరిగేలా చూడండి' అని లోకేష్‌ను హర్జీవ్సంగ్ కోరారు.



## క్రీడాకారుల్ని అభినందించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

గాజువాక (చైతన్యరథం): గాజువాక ప్రాంతానికి చెందిన ఉక్కు ఉద్యోగి మొల్లి సతీష్ నేటితరం యువతకి ఆదర్శం. ఒకవైపు ఉక్కులో ఉద్యోగం చేస్తూ మరోవైపు క్రీడాకారులను బాక్సింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఈనేపథ్యంలో అండర్ -19లో గోల్డ్ మేడల్ సాధించిన గోలగాని కిరణ్, ఆంధ్ర యూనివర్సిటీ నుంచి గోల్డ్ మేడల్ పొందిన స్ఫూర్తి, స్వప్న ఈనెల 14వ తేదీన పంజాబ్‌లో జరుగు నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ వెళ్తున్న సందర్భంగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుని కలిశారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు క్రీడాకారులను అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, క్రీడాకారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ అవకాశలు కల్పిస్తుందని ఎమ్మెల్యే పల్లా అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీను ఎస్.పీ.ఎమ్ బాక్సింగ్ క్లబ్ కోచ్ మొల్లి సతీష్, మొల్లి వెంకట్, క్రీడాకారులు తదితరులు పాల్గున్నారు.

పైప్ లైన్‌కు శంకుస్థాపన

ప్రజలకు మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఉడా కాలనీ వినాయకనగర్‌లో రూ.20 లక్షల నిధులతో హెచ్‌పీఈ పైప్ లైన్‌కు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మంచి నీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. మంచి నీటి సరఫరా మెరుగు పరచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. 72 వ కార్పొరేటర్ ఏ. జె స్టాలిన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వార్డులో మౌలిక సౌకర్యాల కల్పన కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.



## బుద్ధ ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాఖ (చైతన్యరథం): రైల్వే న్యూ కాలనీ రెసిడెన్సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుద్ధ ధ్యాన మందిరాన్ని విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కె.ఎమ్. హైస్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు చేపట్టిన మంచి కార్యక్రమాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి మనిషి అజ్ఞానానికి, కష్టాలకి కారణాల్ని, వాటి నుంచి విముక్తి పొందడానికి మార్గాన్ని తెలుసుకున్న మహనీయుడు బుద్ధుడు అని అన్నారు. శాంతియుత సమాజానికి బాటలు వేసిన ఆయన బోధనలు పట్ల ప్రపంచం ఆకర్షితులు అయ్యిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి లీలావతి, కూటమి సీనియర్ నాయకులు అక్కిరెడ్డి జగదీష్, కూటమి అధ్యక్షులు రమణారావు, గురు గోవింద్, నాగమణి, వాకింగ్ అసోసియేషన్ కమిటీ, స్థానిక ప్రజలు, జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# విశాఖలో సామాజిక భవనం, దుకాణాలు స్వాధీనం

కరాస (చైతన్యరథం): 52వ వార్డు, మర్రిపాలెం వుడా లేఅవుట్ ఉన్న సామాజిక భవనంతో పాటు ఉన్న మూడు దుకాణాలకు వీఎంఆర్డీఏ అధికారులు గురువారం సాయంత్రం తమ ఆధీనంలోకి తీసుకొని మూసివేశారు. వివరాలోకి వెళ్లితే మర్రిపాలెం వుడాలేఅవుట్ నివాసితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు దీని నిర్వహణ, అభివృద్ధిని చూసుకొని వుడాకు ప్రతి నెల కొంత అద్దెను చెల్లిస్తారు. ఐతే దీని గడువు 2011వ సంవత్సరంలో ముగిసిన ఇంత వరకు దానిని ప్రస్తుతం ఉన్న కమిటీ సభ్యులే నిర్వహిస్తువచ్చారు. వీఎంఆర్డీఏ అధికారులు మర్రిపాలెం వుడాలేఅవుట్ నివాసితులు అధ్యక్షుడు, కార్యదర్శి, ట్రెజరికి రెండు రోజుల క్రితం నోటీసులు పంపించి మూసివేశారు. ఐతే ఈ సామాజిక భవనం 2025వ సంవత్సరం మార్చ్ నెల వరకు వివాహలు, ఇతర వేడుకులకు ఇప్పటికే బుకింగ్లు జరిగిపోవడంతో స్థానికులు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబును ఆశ్రయించగా గణబాబు వీఎంఆర్డీఏ అధికారులతో మాట్లాడారు. స్పందించిన ఉన్నతాధికారులు మళ్లీ పద్ధతి ప్రకారం దరఖాస్తు చేసి తిరిగి సామాజిక భవనం, దుకాణాలను రెన్యూవల్ చేసుకొవాలని కమిటీ సభ్యులకు సూచించారు.



# రాజమండ్రి ఎయిర్‌పోర్టు నూతన టెర్మినల్ పూర్తి చేస్తాం !

**●దేశ రాజధాని ఢిల్లీకి విమాన సర్వీసును ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు**



రాజమండ్రి (చైతన్యరథం): ప్రయాణికులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు గుడ్ న్యూస్ తెలిపారు. ఎయిర్ పోర్టుల అభివృద్ధికి కృషి చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. రాజమండ్రి ఎయిర్ పోర్టు చిరకాల కోరిక ఢిల్లీకి విమాన సర్వీసులు అందుబాటులోకి రావటం శుభ పరిణామమని అన్నారు. దేశ రాజదాని న్యూఢిల్లీ, వాణిజ్య రాజదాని ముంబైకి విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. గురువారం రాజమండ్రిలో రామ్మోహన్ నాయుడు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... రాజమండ్రి ఎయిర్ పోర్టు నూతన టెర్మినల్‌ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

ఏపీలో అన్ని ఎయిర్ పోర్టుల నుంచి కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఇప్పటివరకు ఏటీఆర్ విమాన సర్వీసులు మాత్రమే ఉండగా ఇప్పుడు ఎయిర్ బస్‌లు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. మరో 50 ఎయిర్ పోర్టులు కొత్తగా నిర్మించాలని భావిస్తున్నామని రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా మధురపూడి విమానాశ్రయం నుంచి మరిన్ని పట్టణాలకు కనెక్టివిటీ సర్వీసులు ప్రారంభించనున్నట్లు కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఢిల్లీ, తిరుపతి, వారాణసీ, షిర్డీ తదితర ప్రదేశాలకు మధురపూడి నుంచి కనెక్టివిటీ సర్వీసులు కలపాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. త్వరలోనే ఢిల్లీకి కనెక్టివిటీ సర్వీసులు ప్రారంభించనున్నామని కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

# వైసీపీ కార్యాలయ నిర్మాణంపై ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీపై లేదు!

**● కాలేజీ పూర్తి కావడానికి ఇంకా ఏడాది పడుతుందన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): వైసీపీ కార్యాలయం నిర్మించుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తి చేయడంలో గత పాలకులు చూపలేక పోయారని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు. బుధవారం ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ భవనాలను ఆయన కూటమి నాయకులతో కలిసి పరిశీలించా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతి సొమ్ముతో అద్దగోలుగా వైసీపీ కార్యాలయాన్ని మూడు నెలల్లో పూర్తి చేసిన ఆ పార్టీ నాయకులు ప్రజ లకు ఉపయోపడే మెడికల్ కాలేజీ భవనాలను పూర్తిచేయడంలో ఆసక్తి కనబరచలేదన్నారు. దీంతో మెడికల్ విద్యార్థులు మౌలిక సదుపాయాలు. లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వచ్చి చూసి నిధులు విడుదల చేశా రని చెప్పారు. మెడికల్ కాలేజ్ పూర్తికావడానికి ఏడాది పడుతుందని విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించి వేరొకచోట పెట్టాలని లేకపోతే ఇక్కడ ఉన్నవారే మారతారని హెచ్చరించారు. ఆయన వెంట కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, యాళ్ళ ప్రదీప్, అబ్దుల్లా, మరుకుర్తి రవియాదవ్, రాయి అప్పన్న బాబు, కేబుల మురళి, కవులూరి వెంకటరావు, అజ్జరపు రమేష్, కానేటి ప్రభుదాస్, కానేటి కృష్ణా మణి, గుత్తుల సత్యనారాయణ, తుళ్ళి పద్మ, మోతా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగలా సర్‌ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోపి పోటీలు నిర్వహిస్తాం

**● లొల్ల లాకుల వద్ద కేరళ స్థాయిలో పడవల పోటీలు**

**● సంక్రాంతి కంటే ముందే పండుగ వాతావరణం నెలకోల్పుతాం : ఎమ్మెల్యే సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తున్నామని ఆ స్పూర్తితో ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోపీ పోటీలు రాష్ట్ర పండుగలా చేపడతామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.లొల్ల లాకుల వద్ద పలు ప్రభుత్వ శాఖలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే గోదావరి జిల్లాలకు ప్రత్యేక స్థానం ఉంటుందని గుర్తుచేశారు.కానీ సంక్రాంతి కంటే ముందే లొల్ల లాకుల వద్ద పండుగ వాతావరణం నెలకొనేలా గోదావరి ట్రోపీ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.అందరి సహకారంతో ఈ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.రంగవల్లుల పోటీలు,ఈత పోటీలు,పడవల పోటీలు,గాలి పతంగుల పోటీలు మొదలగునవి జరుగుతాయని,కేరళ స్థాయిలో పడవ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహిస్తామని బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి,స్థానికులకు పూర్తి స్థాయిలో పండుగ వాతావరణం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని భవిష్యత్తులో లొల్ల లాకులను మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సత్యానందరావు పేర్కొన్నారు.

# ప్రకృతి విపత్తుల నిధులను పక్కదారి పట్టించిన వైసీపీ

**● ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మండిపాటు**

**●పార్లమెంట్ సాక్షిగా వైసీపీ ఎంపీలకు దీటైన సమాధానం**



ఏలూరు (చైతన్యరథం): ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో ప్రజలను ఆదుకోవడంలో గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అలాగే నిధులను పెద్ద ఎత్తున పక్కదారి పట్టించిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆరోపించారు. విపత్తు నిర్వహణ సవరణ బిల్లు 2024 ఆమోదం సందర్భంగా గురువారం లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం బుడమేరు అభివృద్ధిని విస్మరించడం వల్లే సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలకు విజయవాడ మునిగిపోయిందని ఎంపీ ప్రస్తావించారు. విజయవాడ వరదల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధితులకు అండగా నిలిచారని, తమ కూటమి ప్రభుత్వం తక్షణం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా, సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షించారని, బాధితులకు పరిహారం అందించిన తర్వాతే చంద్రబాబు ఇంటికి వెళ్లారని, రెండు వారాలపాటు దగ్గరుండి చంద్రబాబు పర్యవేక్షించారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు మాత్రం తమ ప్రభుత్వంపై బురదజల్లే విధంగా లోక్‌సభలో మాట్లాడి సభను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఎంపీ మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుడమేరు అభివృద్ధికి సంబంధించిన నిధులు, ప్రకృతి విపత్తులకు సంబంధించిన నిధులను కూడా గత వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించడమే కాకుండా జేబులు నింపుకున్నారని ఎంపీ మహేష్ కుమార్ ధ్వజమెత్తారు. గతంలో హుద్ హుద్ తుఫాన్ సమయంలో కూడా అల్లకల్లోలమైన విశాఖపట్నంను తిరిగి పునరుద్ధరించడమే కాకుండా బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చంద్రబాబు నాయుడు సమర్ధవంతంగా చేపట్టిన విషయాన్ని ఎంపీ మహేష్ కుమార్ గుర్తు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా గోదావరి నదికి వరదలు పోటెత్తి, పెదవాగుకు గండి పడి వేలేరుపాడు మండలం ముంపునకు గురైన సందర్భంలో కూడా తమ కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టి, సాధారణ పరిస్థితులు వచ్చేవరకు పర్యవేక్షించి, బాధితులకు అండగా నిలిచిందని ఎంపీ తెలిపారు.

# ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



గుడివాడ (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కృషిచేసే ప్రభుత్వమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో రూ.52 లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న పోల్ రాజ్ కెనాల్ గట్టు రోడ్డును ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం సాయంత్రం ప్రారంభించారు.తొలుత ఎమ్మెల్యే రాము మరియు కూటమి నేతలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రహదారి ప్రారంభోత్సవ అనంతరం, స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ...గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా... మారుమూల గ్రామాలకు సైతం అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రాముకు పేర్కొన్నారు. సమస్యలు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు చేయడమే కాక... రికార్డు స్థాయిలో రైతుల ఖాతాల్లో గంటల వ్యవధిలోనే నగదు జమ అయ్యేలా ప్రభుత్వం చేసిన కృషికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో, ప్రజలందరూ సంతోషంగా ఉంటే చూసి ఓర్వలేని జగన్ తన విష రాజకీయాలు తిరిగి ప్రారంభించారని ఎమ్మెల్యే రాము ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి,ఎంపీడీవో సారథి, తాసిల్దార్ లోకరాజ్, పిఆర్ఏఈ నాగేశ్వరరావు, పంచాయతీ ఈవో నరసింహారావు, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి, వల్లభనేని వెంకట్రావు, వల్లభనేని సుబ్బారావు, చాపరాల రాజేశ్వరరావు, చేకూరు జగన్మోహన్రావు, చాపరాల బాలాజీ, పళ్లెం నరసింహారావు, కొలా రాధాకృష్ణ, మురాల నరేష్, అట్లూరి దిలీప్, జంగం మోహన రావు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, నాగూర్,జనసేన నాయకులు పేర్ని జగన్, తోట చిన్నారి, పలువురు కూటమి పార్టీల నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1100 కోట్ల వరద సాయాన్ని అందించాలి

● కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి



ఢిల్లీ : విజయవాడ నగరంలో గత 50 ఏళ్లలో లేని విధంగా సెప్టెంబర్‌లో అత్యధిక వర్షపాతం నమోదై నగరాన్ని భారీ స్థాయిలో వరదలు ముంచెత్తాయి. ఈ వరద విపత్తు సమయంలో కేంద్ర ప్రభుత్వం సకాలంలో స్పందించింది ఎంతో సాయం చేసిందని, అలాగే ప్రస్తుతం ఉన్నత స్థాయి కమిటీ వద్ద పెండింగ్‌లో వున్న రూ.1100 కోట్ల వరద సాయం నిధులను త్వరగా రాష్ట్రానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. లోక్ సభలో గురువారం విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లు- 2024కి ఎంపి కేశినేని శివనాథ్ మద్దతు తెలుపుతూ ఇటీవల విజయవాడలో సంభవించిన వరదలకి సంబంధించి పలు అంశాలు లేవనెత్తారు. విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తాటానికి గత ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈ వరదలు ప్రకృతి వైపరీత్యంతో పాటు మానవతప్పిదాల కారణంగా సంభవించాయన్నారు. కాలువల పూడిక తీయకపోవటం వల్ల నగరం భారీ వరదలతో నష్టపోయిందని చెప్పారు. ఈ కారణంగా 3 లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయుల కావటంతో పాటు అనేక హెక్టార్ల పంట భూమి నీట మునిగిందని పేర్కొన్నారు. వరద వచ్చిన మొదటి 24 గంటల్లో బాధితులకు సహాయం చేయటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవాన్ని ఉపయోగించి సాంకేతికతను వినియోగించి డ్రోన్ల ద్వారా ఆహార ప్యాకెట్ల పంపిణీ, ఫైర్ ఇంజన్స్‌తో బురదతో నిండిన ఇళ్లను శుభ్రం చేయటం వంటి చర్యలు చేపట్టి నగరాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చారని వివరించారు. ఇక వరద విపత్తు సమయంలో కేంద్ర ప్రభుత్వం సకాలంలో సాయం అందించిన సహాయానికి గాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. మన దేశంలో తరచుగా సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సకాలంలో తీసుకువచ్చిన చట్టం విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లు- 2024 అని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో 2015 నుండి 2023 వరకు స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్‌కి మంజూరైన నిధులు దాదాపు మూడు రెట్లు పెరిగి సుమారు రూ.1 లక్ష కోట్లకు చేరుకున్నాయని గుర్తుచేశారు.

## మంత్రి కొల్లుకు నెట్టెం రఘురాం పరామర్శ



రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకటరమణ గత బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం గురువారం కొల్లు రవీంద్ర నివాసానికి వెళ్లీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు గింజుపల్లి రమేష్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మీడియా జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి దుర్మార్గం



గుంటూరు (చైతన్యరథం): తండ్రి కొడుకులు తన్నుకొని కేసులు పెట్టుకుంటే వివరణ అడగడానికి వచ్చిన మీడియా జర్నలిస్టులపై స్వయంగా దాడి చేయడం దుర్మార్గమని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ తీవ్రంగా ఖండించారు. గుంటూరులో స్థానికంగా నిర్వహించిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై అలుపెరగకుండా ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళే, గ్రామాల నుండి నగరాల స్థాయి వరకు జరుగుతున్నా అవినీతి అక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు వెలుగులోకి తీసుకొచ్చి ప్రజలకు తెలియజేసే ప్రజలకు తెలియజేసే ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులపై సినీ నటుడు మంచు మోహన్‌బాబు దాడి చేయటం హేయమైన చర్య అని మండిపడ్డారు. తండ్రి ప్రవర్తన బట్టి కొడుకులు ప్రవర్తన కూడా ఉంటుందని దానికి నిదర్శనమే మంచు మోహన్‌బాబు కుటుంబమని, ఇలా సినీ ఇండస్ట్రీలో మోహన్‌బాబు కుటుంబం ఎంతోమందిపై దాడి చేసిందని దాడికి గురైన బాధితులు ఉన్నారని అన్నారు. గతంలో బ్రాహ్మణులు కించపరుస్తూ దేనికైనా రెడీ సినిమా తీసి వివాదాస్పదమైన సంఘటనలు బ్రాహ్మణులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరసనలు తెలియజే సమయంలో మోహన్‌బాబు ఇంటి వద్ద ధర్నా చేయడానికి వచ్చిన బ్రాహ్మణ పురోహితులపై స్వయంగా మంచు విష్ణు, మోహన్‌బాబు దాడి చేశారని ఆ పాపమే ఇప్పుడు వారి కుటుంబాన్ని వెంటాడుతుందన్నారు. పాపాల పుట్టను మోహన్‌బాబు పెంచుకుంటూ పోతున్నాడని అతనికి, అతని కుటుంబానికి భగవంతుడు తగురీతిలో శిక్ష విధిస్తాడని శ్రీధర్ శర్మ వ్యాఖ్యానించారు.

## లోకేష్ స్ఫూర్తితో యువతకు ఉద్యోగ కల్పన

● ఈ నెల 14న ఎనికేపాడు టీడీపీ కార్యాలయ ఆవరణలో మెగా జాబ్ మేళా
● పాల్గొననున్న 50 కు పైగా ప్రముఖ కంపెనీలు
● జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ నెల 14 న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్ , గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఎనికేపాడు టీడీపీ కార్యాలయ ఆవరణలో జరిగే ఈ జాబ్ మేళాకు సర్వం సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ మేరకు గురువారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ అరబిందో ఫార్మా, పేటిఎం, హెచ్సీ ఎల్, శ్రీరామ్ ఫైనాన్స్, మెడ్ ప్లస్, విజేత సూపర్ మార్కెట్, హెచ్ డీఎఫ్సీ, కొటక్, ఇండిగో, వరుణ్, రిలయన్స్ క్యాపిటల్, ఎయిర్‌టెల్, వంటి 50కు పైగా ప్రముఖ సంస్థలు ఎంపికలు నిర్వహిస్తాయన్నారు. ఏడో తరగతి నుంచి డిగ్రీ, బీటెక్, ఎంబీఏ అర్హతలతో 18 నుండి 35 సంవత్సరాలు వున్నా ఎవరైనా ఈ మేళా లో పాల్గొనవచ్చునని చెప్పారు.నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో మంత్రి నారా లోకేష్ చొరవతో గూగుల్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని గూగుల్ సంస్థలో ఆంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని చెప్పారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా జాబ్ మేళాలు నిర్వహించి నియోజకవర్గ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. ఈ నెల 14న జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## పార్టీల రహితంగా ప్రతి ఒక్కరికీ సాయం అందిస్తాం

●ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పలువురు లబ్ధిదారులకు మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఉదయం వారి నివాసం వద్ద అందజేయడం జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు 24,24,443 (24 లక్షల 24 వేల 443 రూపాయలు) చెందిన చెక్కులను ప్రత్తిపాటి పుల్లారావు అందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... వివిధ రకాల ఆరోగ్య సంబంధిత సమస్యలతో ఆసుపత్రుల్లో చేరి,బిల్లులు చెల్లించలేని నిరుపేదలను ఆదుకునేందుకు ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా, పార్టీల రహితంగా ప్రతీ ఒక్కరికీ అమలు చేసేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల వైద్యం కోసం ఎంతో ఖర్చుతో కూడిన వైద్యాన్ని చేయించి ఇబ్బందులలో ఉన్న మాకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు ద్వారా మా కుటుంబాలను ఆదుకున్న శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకి పలువురు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రతిఒక్కరూ సభ్యత్వాన్ని తీసుకోవాలి : శ్రీరాం తాతయ్య




సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో కాకాని నగర్, గాంధీ బొమ్మ సెంటర్లో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజగోపాల్ తాతయ్య పాల్గొని స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో సభ్యత్వ రిజిస్ట్రేషన్ చేయించారు. టీడీపీ సభ్యత్వం నమోదు అనేది ఒక బృహత్తర కార్యక్రమని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడతాం : గళ్ళామాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలను క్షేత్ర స్థాయికి వెళ్లి ట్రాఫిక్ అండ్ లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పర్యవేక్షించారు. తొలుత బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం, కోరిటేపాడు, గుజ్జనగుండ్ల వరకు ద్విచక్రవాహన మీద ప్రయాణించి ట్రాఫిక్ సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశీలించారు. కొన్ని చోట్ల ట్రాఫిక్ జాం కావడం కూడలిలో చిరు వ్యాపారులు తోపుడు బండ్లను రోడ్ల మీద నిలపటమేనని గుర్తించామన్నారు. ఓ షాపింగ్ కాంప్లెక్స్‌లోకి వెళ్లి సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. నాణ్యత కలిగిన కెమెరాలను ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. గుజ్జనగుండ్ల ప్రాంతంలో ఓ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యవహరించటం, ట్రాఫిక్ జాం అవ్వకుండా చూడటానికి వారి సిబ్బందిని నియమించకుండా ఉండటంపై మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. జేకేసీ కాలేజ రోడ్డు కూడలిలో కొంతమంది అనధికార ఆటోస్టాండ్ ఏర్పాటు తొలగించాలన్నారు. పట్టాభిపురం మెయిన్ రోడ్డులో బారికేడ్లు ఏర్పాటు చేయటంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా... ఆమె సమీక్షించారు. ద్విచక్రవాహనదారులు, కారులు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోకుండా ఉండటాన్ని గుర్తించి, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి, ప్రమాదాల భారీ నుండి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. పట్టాభిపురంలో ఆకతాయిల బెడద నుంచి రక్షణ కల్పించాలని పోలీసులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుజ్జనగుండ్ల, కొరిటెపాడు, బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం వరకు ఉన్న ట్రాఫిక్ సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని, పధాన కూడలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిర్వహణ లేక అలంకార ప్రాయంగా మారడాన్ని గుర్తించామన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రధాన కూడళ్లో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, మరికొన్ని చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

# వెలిగొండపై ప్రకాశం జిల్లాకు జగన్ ద్రోహం

◆ప్రాజెక్ట్ పూర్తికాకుండానే జాతికి అంకితం పేరుతో డ్రామాలు

◆విజయసాయికి సీఎం చంద్రబాబును విమర్శించే స్థాయి లేదు

◆పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఎమ్మెల్యే ఉగ్ర మంచి మనసుకు నిదర్శనం

◆ ఏపీ టీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ





కనిగిరి (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రకాశం జిల్లాకు మాజీ సీఎం జగన్ ద్రోహం చేశారని ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ధ్వజమెత్తారు. ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే జాతికి అంకితం పేరుతో డ్రామాలాడారని మండిపడ్డారు. జాతికి అంకితం చేస్తే ప్రజలకు ప్రాజెక్ట్ అందుబాటులోకి రావాలికదా అని ప్రశ్నించారు.

ప్రకాశం జిల్లా కనిగిరిలో జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రెండో విడత ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న పేద మహిళలకు..ఏపీ టీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి 240 మంది పేద మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి వారు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. పార్టీ ఆదేశించిన కార్యక్రమాలతో పాటు సొంతంగా కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి మంచి మనిషిగా గుర్తింపు పొందారన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారు. అన్న కాంటీన్లను పునరుద్ధరించారు. పేదల పెన్షన్ రూ. 4వేలకు పెంచారు. మిగిలిన హామీలు కూడా త్వరలోనే అమలు చేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు పక్షపాతి అని నూకసాని కొనియాడారు.

ఏపీటీడీసీ చైర్మన్‌గా పర్యాటక అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నా. గత 5 ఏళ్లలో ఒక్క పరిశ్రమ రాలేదు. కూటమి ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. ప్రకాశం జిల్లాలో అద్భుతమైన పర్యాటక ప్రాంతం భైరవకోనను ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో రూ. 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తా. జిల్లాకు రాష్ట్రంలోనే మంచి పర్యాటక ప్రాంతంగా గుర్తింపు వచ్చేలా కృషి చేస్తా. కనిగిరి నియోజకవర్గంలో 26 కోట్ల రూపాయలతో రోడ్లు వేయించిన ఘనత ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికే దక్కుతుంది. నిమ్స్, ట్రిపుల్ ఐటీ, రిలయన్స్ సంస్థలు వస్తే వలసలు ఆగుతాయి. ఉగ్రనరసింహారెడ్డి కృషితో పాటు ప్రకృతి కరుణించడంతో కనిగిరిలో ఎన్నడూ లేనివిధంగా చెరువులన్నీ నిండాయని నూకసాని సంతోషం వ్యక్తం చేశారు.

టీడీపీ, జనసేన, బీజేపీ కలసికట్టుగా ముందుకు వెళ్తున్నాయి. తప్పుడు లెక్కలు రాసే తప్పుడు వ్యక్తి, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డికి సీఎం చంద్రబాబుని విమర్శించే అర్హత లేదు. దొడ్డిదారిన పదవులు పొందిన విజయసాయిరెడ్డికి ఆ స్థాయి లేదు. మరోసారి సీఎం చంద్రబాబుని విమర్శిస్తే తోలు తీస్తాం. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని నూకసాని బాలాజీ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకోవాలి. నియోజకవర్గానికి 50 వేల సభ్యత్వాలు చేయాలని అనుకుంటే ఒక్క కనిగిరి నియోజకవర్గంలో 70 వేలకు పైగా సభ్యత్వాలు చేయడం హర్షణీయమన్నారు.

**టూరిజం హబ్‌గా భైరవకోన: ఎమ్మెల్యే ఉగ్ర**

భైరవకోనను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఏపీ టీడీసీ చైర్మన్ హోదాలో నూకసాని బాలాజీ కృషి చేయాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కోరారు. కనిగిరి నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టితో చూడాలన్నారు. మహిళలు స్వయం శక్తితో ఎదగాలనే ఉద్దేశ్యంతోనే టైలరింగ్ శిక్షణ ప్రారంభించామన్నారు. సేవా కార్యక్రమాలు కొనసాగుతుంటాయన్నారు. ఈ ప్రాంత అభివృద్దే తన లక్ష్యమన్నారు. దాతల సహకారంతో కనిగిరి ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వాస్పత్రికి వైద్యం కోసం వెళ్లే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకువెళ్లాలన్నారు. పైసా ఖర్చు లేకుండా కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.

కాగా శిక్షణ తీసుకున్న మహిళలు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు, తెలుగు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీలో పౌర విమానయానం అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేమిటి?

◆లోక్‌సభలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న



నెల్లూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పౌర విమానయానం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం లోక్‌సభలో ఈ మేరకు పలు అంశాలపై ఆయన ప్రశ్నించారు. దేశంలో విమానాశ్రయాల స్థితికి సంబంధించి ప్రభుత్వం ఏదైనా సర్వే చేపట్టిందా అని అడిగారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపాదించిన విమానాశ్రయాలు పూర్తి చేయడానికి పట్టే సమయాన్ని తెలియజేయాలన్నారు. ఏవియేషన్ ప్రాజెక్టుల ప్రయోజనం కోసం కేటాయించిన, వినియోగించిన నిధులపై ఆరా తీశారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహల్ సమాధానమిచ్చారు. దేశవ్యాప్తంగా 158 విమానాశ్రయాలు ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో 6 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయన్నారు. వీటితో పాటు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 21 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణానికి ప్రతిపాదించగా.. వాటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి దగదర్తి, భోగాపురం, ఓర్వకల్ ప్రతిపాదిత విమానాశ్రయాలు ఉన్నాయన్నారు.

ప్రస్తుతం 21 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలకు గాను 12 విమానాశ్రయాల పనులు ప్రారంభం అయ్యాయని వివరించారు. విమానాశ్రయాల విస్తరణ, ఆధునీకరణ ఒక నిరంతర ప్రక్రియ అని, భూమి లభ్యత, వాణిజ్య సాధ్యత, సామాజిక-ఆర్థిక పరిగణనలు, ట్రాఫిక్ డిమాండ్, విమానయాన సంస్థల సుముఖత ఆధారంగా ఎప్పటికప్పుడు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇతర ఎయిర్‌పోర్టుపై ఆధారపడి ఉంటుందన్నారు.

నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్ కింద 2019-24లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్, కొత్త టెర్మినల్స్ నిర్మాణం, టెర్మినల్స్ విస్తరణ, ఆధునీకరణ, రన్‌వేల బలోపేతం చేస్తుంటారన్నారు. అందులో భాగంగా విజయవాడ విమానాశ్రయంలో ఆప్రాన్, అనుబంధ పనులతో సహా కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నిర్మాణం, తిరుపతి విమానాశ్రయంలో ఏటిసి టవర్ కమ్ టెక్నికల్ బ్లాక్ నిర్మాణం, కడప విమానాశ్రయంలో కొత్త డొమెస్టిక్ డిపార్చర్ టెర్మినల్ భవనం, రాజమండ్రి విమానాశ్రయంలో కొత్త డొమెస్టిక్ టెర్మినల్ భవన నిర్మాణాన్ని ఏఏఐ చేపట్టిందని వివరించారు.

**జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ఏమి చర్యలు తీసుకుంటున్నారు?**

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్‌స్పాట్లను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం లోక్‌సభలో పలు అంశాలపై ఆయన వివరణ కోరారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై బ్లాక్‌స్పాట్లకు సంబంధించి ప్రభుత్వం ఏదైనా అధ్యయనం చేసిందా అని ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ జిల్లాల వారీగా గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో జరిగిన మొత్తం ప్రమాదాలు, మరణాలు తెలియజేయాలని కోరారు. బ్లాక్ స్పాట్లను తగ్గించేందుకు కేటాయించిన, వినియోగించిన నిధుల వివరాలు అడిగారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కేంద్రం వద్ద ఉన్న గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై 13,795 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు చెప్పారు. బ్లాక్‌స్పాట్ల వద్ద తాత్కాలికంగా ప్రమాదాలు తగ్గించేందుకు రోడ్డు మార్కింగ్స్, సంకేతాలు, క్రాష్ బారియర్లు, డీలినేటర్లు, హైవేలపై అనధికారిక ఓపెనింగ్స్‌ను మూసివేయడం, ట్రాఫిక్ సాఫీగా ఉండేలా చూడటం వంటి చర్యలు చేపట్టామన్నారు.

బ్లాక్ స్పాట్లను శాశ్వతంగా సరిదిద్దడానికి రహదారి మెరుగుదల, జంక్షన్లు సరిచేయడం, క్యారేజ్‌వే స్పాట్లను వెడల్పు చేయడం, అండర్‌పాస్‌లు, ఓవర్‌పాస్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 9525 బ్లాక్ స్పాట్లపై స్వల్పకాలిక దిద్దుబాటు చర్యలు పూర్తయ్యాయని, 4,777 బ్లాక్ స్పాట్ల శాశ్వత నివారణ చర్యలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఎన్‌హెచ్ అభివృద్ధి పనుల్లో భాగంగా బ్లాక్ స్పాట్ల నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించరని వివరణ ఇచ్చారు.

అయితే బ్లాక్‌స్పాట్ల సవరణకు జాతీయ రహదారుల అభివృద్ధి, నిర్వహణ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత మూడేళ్లలో 2022-23 లో 6,957 కోట్లు, 2023-24 లో 11,440 కోట్లు, ప్రస్తుతం 2024-25లో 5797 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

ఇక రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులపై 1202 బ్లాక్‌స్పాట్లను గుర్తించగా.. 2016-21 సంవత్సరాల మధ్య దాదాపు 12,237 ప్రమాదాలు చోటుచేసుకున్నాయన్నారు. ఈ ప్రమాదాల్లో 7,091 మంది మృతి చెందినట్లు వెల్లడించారు. ఇక నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారులపై 71 బ్లాక్ స్పాట్లు ఉండగా.. 692 ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, వాటిల్లో 603 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు.




## రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

◆గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల స్పష్టీకరణ

గిద్దలూరు (చైతన్యరథం): రైతులకు మేలు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో గురువారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, మోటార్లకు మీటర్లు బిగించి రైతులను నయవంచన చేశారన్నారు. నాడు రైతులు పడ్డ కష్టాలను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ రెవిన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తమ సమస్యలను అర్జీ రూపంలో అందచేస్తే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం ప్రజల నుంచి ఇచ్చిన అర్జీలు తీసుకొని వాటిని పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎలిజబెత్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్‌రెడ్డి, మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



డిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

# దేశ రక్షణలో రియల్ హీరోలు.. ఆర్మీ జవాన్‌లు

- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ
- సుబ్బయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే
- సైనిక లాంఛనాలతో వీర జవాన్ వరికుంట్ల సుబ్బయ్య అంత్యక్రియలు





అనంతపురం (చైతన్యరథం): దేశ రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న ఆర్మీ జవాన్లు నిజమైన హీరోలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కొనియాడారు. విధి నిర్వహణలో తోటి జవాన్‌లను కాపాడి, తన ప్రాణాలు ఫణంగా పెట్టిన భరతమాత ముద్దు బిడ్డ వీర జవాన్ సుబ్బయ్యను యువత ఆదర్శంగా తీసుకుని, దేశాన్ని అసాంఘిక శక్తుల నుండి రక్షించేందుకు నడుం బిగించాలని కోరారు.

మందుపాతర పేలుడు ఘటనలో వీర మరణం పొందిన వీరజవాన్ వరికుంట్ల సుబ్బయ్య అంత్యక్రియలు గురువారం భార్య, పిల్లలు నివాసం ఉంటున్న నార్పలలోని మృతుని తోటలో అధికారిక సైనిక లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు.

ఈ నెల 9న జమ్ము పూంచ్ సెక్టార్ ప్రాంతంలో సైనిక విధుల్లో పహారా కాస్తూ తోటి 30 మంది సైనికుల ప్రాణాలను కాపాడిన వరికుంట్ల సుబ్బయ్య వీర మరణం పొందారు. వందలాది మంది ప్రజలు, కుటుంబ సభ్యులు, జిల్లా, డివిజన్, మండల అధికారులు, ఆర్మీ అధికారులు, తోటి సైనికులు, మాజీ సైనికుల అశ్రునయనాలతో సుబ్బయ్య కన్నీటి వీడ్కోలు పలికారు.

బెంగళూరు ఎయిర్ పోర్టు నుండి మిలిటరీ అంబులెన్సులో సుబ్బయ్య పార్థివదేహం బుధవారం రాత్రి అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రానికి చేరుకుంది. నార్పల క్రాస్ నుండి పోలీస్ ఎస్కార్ట్‌తో ఎన్‌సీసీ విద్యార్థులు, గ్రామస్థుల మధ్య ర్యాలీతో వీర జవాన్ సుబ్బయ్య పార్థివ దేహం మృతుని కొత్త ఇంటి వద్ద సైనికుల పహారాలో సందర్శకుల దర్శనార్థం ఉంచారు.

వీర జవాన్ కుటుంబ ఆచారం ప్రకారం మృతదేహం వద్ద కార్యక్రమాలు పూర్తిచేశారు. అనంతరం శింగనమల ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డీఎస్పీ వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఆలం నరసానాయుడు తదితరులు వీరజవాన్ పార్థివదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే సుబ్బయ్య కుటుంబ సభ్యులైన భార్య లీలావతి, మృతుని తల్లి గాలెమ్మ, పిల్లలు సాయి, లాస్య ప్రియలను, సుబ్బయ్య అత్త మామలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప తదితరులు ఓదార్చి వారికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అనంతరం మిలిటరీ వాహనంలో వీర జవాను సుబ్బయ్య అంతిమ యాత్ర కొనసాగింది. 14 మంది ఆర్మీ సైనికులు మూడు రౌండ్లు చొప్పున మొత్తం 52 రౌండ్లను గాల్లో పేల్చి అంత్యక్రియలు పూర్తి చేశారు.

ఇండియన్ ఆర్మీ తరపున సికంద్రాబాద్ నుండి ఈఎంఈ రెజిమెంట్ లెఫ్టినెంట్ కల్నల్ జాకబ్, 9 మద్రాస్, 26 ఆర్ ఆర్, ఏ ఓ సీ, ఎన్ సీ సీ రెజిమెంట్స్ ఆర్మీ అధికారులు, జవాన్లు, స్థానిక నాయకులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు, వందల సంఖ్యలో స్థానిక ప్రజలు వీర జవాన్ అంత్యక్రియల్లో పాల్గొని, ఘనంగా నివాళులు అర్పించారు.



ఎమ్మెల్యేగా గెలిచి ఆరు నెలలు పూర్తయిన సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గంలో జరిగిన ప్రగతి నివేదిక బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కాలువ శ్రీనివాసులు

## కడప 47వ డివిజన్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు



కడప (చైతన్యరథం): కడప నగరం 47వ డివిజన్ శాస్త్రినగర్, అక్కయ్యపల్లి ప్రాంతాల్లో డివిజన్ నాయకుడు చెట్టూరు రెడ్డి హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డితో కలిసి సభ్యత్వాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకుడు రెడ్డి హుస్సేన్, హ్యాండ్స్ ఫర్ యు వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కార్యకర్తలను వారు అభినందించారు. రక్తదాన శిబిరానికి, వైద్యశిబిరానికి సహకారం అందించిన యోగి వేమన యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



హైదరబాద్‌లోని విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావుని కలిసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు




ఒంటిమిట్ట (చైతన్యరథం): భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తోందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్‌రెడ్డి అన్నారు. ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మేడా విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. రాచపల్లి గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కు-భూరక్ష కార్యక్రమం పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో అనేక తప్పులు జరిగాయని, ఆ తప్పులను సరిచేసేందుకు రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బంది పడకుండా కూటమి ప్రభుత్వం అధికారులను గ్రామాలకే పంపుతోందని తెలిపారు. రెవిన్యూ సదస్సులు పొలం ఉన్న ప్రతీ రైతుకూ ఎంతో ఉపయోగకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 6 నుంచి జనవరి 8వ తేదీ వరకు సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇది మంచి అవకాశమని, రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మేడా విజయశేఖర్ రెడ్డి అన్నారు. అనంతరం ఒంటిమిట్ట మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పి గంగిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కడప మౌలాలి, సుంకేసుల చౌదయ్య, మండల యువ నాయకులు డి రఘురాం రెడ్డి, ఎం మదన్ మోహన్ రెడ్డి, పి విజయరామయ్య, బీజేపీ మండల అధ్యక్షులు బి శివరాజు , ఖాదర్ బాషా, రెహమతుల్లా , నంద్యాల వెంకటేష్, మండెం నాగరాజు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కడపలో ఈనెల 15న సుమారు 5 లక్షల మంది ముస్లింలతో నిర్వహిస్తున్న జమియాత్ ఉలేమా-ఎ-హింద్ భారీ బహిరంగ సభకు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డిని ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్న జాతీయ అధ్యక్షులు హజ్రత్ మౌలానా సయ్యద్ షా, హర్షద్ మదని సాహెబ్, దామస్ బరకతమున్

## ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

ప్రొద్దుటూరు (చైతన్యరథం): స్థానిక మెయిన్ బజార్‌లోని అమ్మవారి శాలలో గురువారం ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో శ్రీ వాసవి విద్యా సంక్షేమ నిధి ద్వారా ప్రతి సంవత్సరం ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి రోజులలో కూడా ఆర్యవైశ్య సభ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు దాతల సహకారం అందజేయాలని కోరారు. ఈ సంవత్సరం ప్రతిభ కనబరిచిన దాదాపు 150 మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఓకే

◆ ప్రస్తుత సమావేశాల్లోనే బిల్లు!

న్యూఢిల్లీ: జమిలి ఎన్నికలకు సంబంధించి కీలక ముందడుగు పడింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా రూపొందించిన 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరుకావాలని తమ ఎంపీలకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విప్ జారీ చేశాయి.

ఇక ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టిన తర్వాత విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) సిఫార్సు చేసే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ బిల్లుపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్లనూ ఆహ్వానించనున్నట్లు సమాచారం. కాగా, జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కేంద్ర ప్రభుత్వం నియమించిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇప్పటికే నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే.



ఒకే దేశం.. ఒకే ఎన్నికలు..

2019 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఒక దేశం ఒకే ఎన్నికలు అనే అంశాన్ని ప్రస్తావించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనేది ఈ బిల్లు లక్ష్యం. ప్రస్తుతం ఐదేళ్ల వ్యవధిలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. భారత రాజ్యాంగంలో దీనిని ఏర్పాటు చేశారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల శాసనసభల పదవీకాలం వేర్వేరు సమయాల్లో ముగుస్తుంది. దానికగుణంగా ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

కొన్ని రాష్ట్రాల్లో ఒకేసారి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. అదే సమయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మిజోరాం వంటి రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎన్నికలు జరగగా, లోక్‌సభ ఎన్నికలు ముగిసిన ఆరు నెలల్లోనే హర్యానా, జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కూడా ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఢిల్లీలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఇలా ప్రతిసారీ ఎన్నికలు నిర్వహించకుండా దేశం మొత్తం ఒకే సారి ఎన్నికలు నిర్వహించడమే ఈ బిల్లు ఉద్దేశం.

**ఒకేసారి తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు**

ఏకకాల ఎన్నికల సిఫార్సులను రెండు దశల్లో అమలు చేస్తామని కమిటీ తన నివేదికలో పేర్కొంది. తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. రెండవ దశలో స్థానిక సంస్థల ఎన్నికలు (పంచాయత్ మరియు మున్సిపాలిటీ) సాధారణ ఎన్నికలు జరిగిన 100 రోజులలోపు నిర్వహిస్తారు. దీని కింద అన్ని ఎన్నికలకు ఒకే ఓటరు జాబితాను సిద్ధం చేస్తారు. ఇందుకోసం దేశ వ్యాప్తంగా విస్తృత చర్చకు శ్రీకారం చుట్టనున్నారు.

# రోడ్డు ప్రమాదాలు పెరుగుతూనే ఉన్నాయి

◆ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన



న్యూఢిల్లీ: దేశంలో రోజు రోజుకూ ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నట్లు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రమాదాల నివారణపై గురువారం లోక్‌సభలో సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విదేశాల్లో జరిగే సమావేశాలకు వెళ్లిన సమయంలో రోడ్డు ప్రమాదాలపై చర్చ జరుగుతున్నప్పుడు.. తన ముఖాన్ని దాచుకునేందుకు ప్రయత్నిస్తానని మంత్రి పేర్కొన్నారు. తొలిసారి కేంద్ర రోడ్డు రవాణా, హైవే శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో .. ప్రమాదాలను 50 శాతం వరకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని, కానీ ప్రమాదాలను తగ్గించడం కాదు కదా, వాటి సంఖ్య పెరుగుతోందని చెప్పడానికి సిగ్గుపడడం లేదని మంత్రి తెలిపారు.

రోడ్డు ప్రమాదాలపై అంతర్జాతీయ సమావేశాల్లో చర్చలు జరిగే సమయంలో తన ముఖాన్ని దాచుకోవాల్సి వస్తోందని మంత్రి చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఓ సప్లిమెంటరీ ప్రశ్నకు బదులిస్తూ.. దేశంలో మనుషుల ప్రవర్తన మారాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం చాలా మారాలని, రోడ్డు నిబంధనలను అందరూ గౌరవించాలన్నారు. కొన్నేళ్ల క్రితం ఫ్యామిలీతో ప్రయాణిస్తున్న సమయంలో తన వాహనానికి ప్రమాదం జరిగిందని, అప్పుడు చాలా రోజులు ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నట్లు గుర్తు చేశారు. ప్రమాదాలపై వ్యక్తిగత అనుభవం ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.

రోడ్లపై ట్రక్కుల పార్కింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు మంత్రి చెప్పారు. చాలా వరకు ట్రక్కులు లేన్ డిసిప్లేన్ పాటించడం లేదన్నారు. బస్సు బాడీని తయారుచేసే విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాలన్నారు.

"దేశంలో ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల వల్ల సుమారు 1.78 లక్షల మంది మరణిస్తున్నట్లు చెప్పారు. వీటిల్లో 60 శాతం మంది బాధితులు 18 నుంచి 34 ఏళ్ల మధ్య వయసు వారున్నారు. ప్రమాదాల జాబితాలో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. నగరాల్లో ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. యూపీలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి ఏడాది 23 వేల మంది మరణిస్తున్నారు. అంటే సుమారు 13.7 శాతం అన్నమాట. ఆ తర్వాత జాబితాలో తమిళనాడు ఉన్నది. తమిళనాడులో ప్రతి ఏడాది 18 వేల మంది మరణిస్తున్నారు. ఇది మొత్తంలో 10.6 శాతం.

మహారాష్ట్రలో ప్రతి ఏడాది 15 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్ (13వేలు) ఉన్నది. ఢిల్లీ సిటీలో ప్రతి ఏడాది 1400 మంది మరణిస్తున్నారు. బెంగళూరు రెండో స్థానంలో ఉన్నది. ఆ సిటీలో 915 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. జైపూర్‌లో ఏడాదికి 850 మంది మరణిస్తున్నారు." అత్యంత సులువుగా డ్రైవింగ్ లైసెన్సు దొరికే దేశం మనదే అని చెప్పడానికి సంకోచించడం లేదని మంత్రి అన్నారు.



# చెన్నైలో కుండపోత వర్షం

◆ అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండీ

◆ 11 జిల్లాల్లో పాఠశాలలకు సెలవు

చెన్నై: తమిళనాడు రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కల్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక తమిళనాడు రాజధాని చెన్నైలో కుండపోతగా వర్షం పడుతోంది. భారీ వర్షం నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, విళ్లుపురం, కళ్లకురిచ్చి, రామనాథపురం, అరియలూరు, కడలూరు, కరైక్కల్, తిరుచ్చి, నాగపట్టణం, కోయంబత్తూర్ సహా తదితర జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ముందుజాగ్రత్త చర్యగా పలు జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. చెన్నై, విల్లుపురం, తంజావూరు, మైలాదుతురై, పుదుక్కోట్టై, కడలూరు, దిండిగల్, రామనాథపురం, తిరువావూర్, రాణిపేట్, తిరువళ్లూరు జిల్లాల్లోని అన్ని పాఠశాలలకు సెలవు ఇచ్చారు.

**తిరుమల, తిరుపతిలో..**

ఇదిలావుండగా తిరుమల, తిరుపతిలో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రత కూడా పెరిగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు జాగ్రత్తలు చెబుతున్నారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. గో గర్భం, పాప వినాశం పూర్తిగా నిండిపోయి నీళ్లు బయటకు పారుతున్నాయి. భారీగా కురిసిన వర్షం వల్ల తిరుపతి వీధులు జలమయం అయ్యాయి. గొల్లవానిగుంట, లక్ష్మీపురం కూడలి తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తున్నది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

# 12 మంది మావోల మృతి

బస్తర్: ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈక్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.



కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

# లోక్‌సభలో అదే తీరు!

◆ సోరస్, అదానీ అంశాల ప్రస్తావన

◆ ఇరు పక్షాల నినాదాలతో హెూరెత్తిన సభ

న్యూఢిల్లీ: లోక్‌సభలో గురువారం కూడా గందరగోళం నెలకొంది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హెూరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీంతో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశీకాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు.